మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 230 వెల - రూ 5:00

Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnag Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yad



# దీపావళి ముందు జన్వాడలో సారాబుడ్లు

- మద్యంతో కెటిఆర్ దీపావళి వేడుకలు
- దావత్ అయితే క్యాసినో కాయిన్స్ ఎలా వచ్చాయి
- తప్పు చేయకుంటే రాజ్ పాకాల ఎందుకు తప్పించుకున్నారు
- మూసీ సునరుజ్జీవ ప్రాజెక్ట్ కోసం వెనకడుగు వేసే ప్రసక్తి లేదు
- సమయం వచ్చినప్పుడు మూసీ ప్రాంతంలో పాదయాత్రచేస్తా
- నవంబర్ 1న మూసీ ప్రాజెక్ట్‌కు శంకుస్థాపన చేస్తాం
- మల్లన్న సాగర్ నుంచి హిమాయత్ సాగర్‌కు నీటి తరలింపు
- త్వరలోనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తాం
- హైడ్రావల్ల రియల్‌ఎస్టేట్ పడిపోయిందన్న వాదన తప్పు
- దేశ వ్యాప్తంగా రియల్ ఎస్టేట్ రంగంలో స్తబ్దత
- 10 నెలల్లో 50వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత మాది
- అణచివేతతో ప్రజాగ్రహాన్ని మూటగట్టుకోలేను
- ప్రజాస్వామ్యబద్ధంగానే వ్యవహరిస్తాం
- ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం, విద్యుత్ కొనుగోళ్లపై విచారణ
- విచారణ విషయంలో కక్షసాధింపు ఉండదు
- మీడియాతో చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి స్పష్టీకరణ



హైదరాబాద్, (ప్రజా మంటలు): దీపావళి అంటే ఎవరైనా చిచ్చుబుడ్లు కాలుస్తారు. కానీ, జన్వాడ ఫామ్‌హౌస్‌లో మాత్రం సారాబుడ్లు బయటికొచ్చాయి. అనధికార విదేశీ మద్యంతో కేటీఆర్ దీపావళి జరుపుకొంటున్నారా? జన్వాడ ఫామ్‌హౌస్‌పై భారాస కట్టుకథలు హాస్యాస్పదం. ప్రభుత్వం చేసే మంచి పనులకు మీడియా సహకరించాలి..అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. మాజీ మంత్రి కేటీఆర్ బావమరిది రాజ్ పాకాల విందుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. మంగళవారం మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి చిట్‌చాట్ చేశారు. మాకు దీపావళి అంటే చిచ్చు బుడ్లు.. వాళ్లకు మాత్రం సారా బుడ్లు' అని విమర్శించారు. దీపావళి దావత్ అలా చేస్తారని తమకు తెలియదని ఎద్దేవా చేశారు. ఏమీ చేయకపోతే రాజ్ పాకాల ఎందుకు పారిపోయారని ప్రశ్నించారు. ముందస్తు బెయిల్ ఎందుకు అడిగారని నిలదీశారు. ఇంటి దావత్‌లో క్యాసినో కాయిన్స్, విదేశీమద్యం ఎందుకని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. మూసీ పరివాహకంలో సమయం వచ్చినప్పుడు పాయాత్ర చేస్తా. అవసరమైతే వాడపల్లి నుంచి వికారాబాద్ వరకు పాదయాత్ర చేస్తా. భారాస అక్రమ సొమ్ముతో సామాజిక మాధ్యమాల్లో విష ప్రచారం చేస్తోంది. ఎంతో ఆలోచించి హైడ్రాను రంగంలోకి దించాం. హైడ్రాపై దేశమంతా తెలిసేలా భారాస ప్రచారం చేసింది. హైడ్రా వల్ల రియల్ ఎస్టేట్ పడిపోయిందనడం సరికాదు.. దేశ వ్యాప్తంగా రియల్ ఎస్టేట్ రంగంలో స్తబ్దత వచ్చింది.

సినిమాల్లో రాజమౌళి, వర్మ.. ఇద్దరిది వేర్వేరు స్టయిల్. రాజకీయాల్లో నా స్టైల్ నాది.. కేటీఆర్ స్టైల్ కేటీఆర్‌ది. రాజకీయంగా కేసీఆర్ పనైపోయింది. రూ. 7.50 లక్షల కోట్ల అప్పులు కేసీఆర్ మిగిల్చి వెళ్లారు. రుణమాఫీలో సాంకేతిక లోపాలు ఉన్నవి మాత్రమే ఆగాయి. 10 నెలల్లో 50వేల ఉద్యోగాలు ఇచ్చిన ఏకైక రాష్ట్రం తెలంగాణ. టీజీపీఎస్సీ నియామకాల్లో 90శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీలకే. నాది చిన్నవయస్సు.. రాజకీయంగా ఇంకా భవిష్యత్తు ఉంది. అణచివేతతో ప్రజాగ్రహాన్ని మూటగట్టుకోలేను. అందరి విషయం

లోనూ ప్రజాస్వామ్యబద్ధంగానే వ్యవహరిస్తాం అని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం, విద్యుత్ కొనుగోళ్లపై విచారణ జరుగుతోందని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. విచారణ విషయంలో కక్షసాధింపు ఉండదని తేల్చిచెప్పారు. దర్యాప్తు సంస్థల నివేదికల ఆధారంగానే చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. రాజకీయంగా నష్టం జరిగినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. ప్రజలకు చేయాలనుకున్న మేలు చేసి తీరతామని సీఎం రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. మూసీపై ముందడుగే.. వెనకడుగు వేసేది లేదని స్పష్టం చేశారు. నిర్ణయం తీసుకునే ముందే వెయ్యిసార్లు ఆలోచిస్తామని అన్నారు. నిర్ణయం మిగతా 2లో..

## ఆరురోజులు తరువాత మెరుగుపడిన గాలిలో నాణ్యత



న్యూఢిల్లీ, (ప్రజా మంటలు): దేశరాజధాని ఢిల్లీలో వరుసగా ఆరు రోజుల తర్వాత మంగళవారం ఉదయం ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ కాస్త మెరుగు పడింది. అయినప్పటికీ ప్రమాదకర స్థాయిలోనే కొనసాగుతోంది. కాలుష్య నియంత్రణ మిగతా 2లో..




## 6 నుంచి సామాజిక, ఆర్థిక, కుల గణన సర్వే

### జిల్లా కలెక్టర్లకు ప్రభుత్వం దిశానిర్దేశం- ఉప ముఖ్యమంత్రి భట్టి సమీక్ష

హైదరాబాద్, (ప్రజా మంటలు): భారత రాజ్యాంగం మన సమాజంలో సమానత్వాన్ని సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నది. ఇందుకు అనుగుణంగా రాష్ట్రంలో నవంబర్ 6 వ తేదీ నుండి సామాజిక, ఆర్థిక, కుల గణన సర్వే చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేలో అన్నింటినీ చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. మంగళవారం సచివాలయం కేంద్రంగా జరిగిన అన్ని జిల్లా కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్‌లో ఉప ముఖ్యమంత్రి ఖమ్మం జిల్లా నుండి పాల్గొన్నారు. ఈ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఉప ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో వివిధ జిల్లాల కేంద్రాల నుండి రాష్ట్ర మంత్రులు శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు, శ్రీ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీ దామోదర్ రాజనర్సింహ, శ్రీ పొన్నం ప్రభాకర్, శ్రీమతి డి.అనసూయ (సీతక్క), శ్రీ జూపల్లి కృష్ణారావు, శ్రీ తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ఉప ముఖ్యమంత్రి స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ , సమాచార, పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ఎస్. హరీష్ తదితరులు పాల్గొన్నారు. భారత రాజ్యాంగం మన సమాజంలో సమానత్వాన్ని సాధించడం లక్ష్యంగా పెట్టుకుందని, మిగతా 2లో..



## పార్ములా ఈ కార్ రేస్ నిర్వహణలో నిధుల గోల్‌మాల్

వార్తా 2లో..

## రేవంత్ ప్రభుత్వంతో అప్రమత్తంగా ఉండాలి

### తప్పుడు కేసులతో బెదిరింపులు తప్పడం లేదు

### పార్టీ శ్రేణులకు కెటిఆర్ హెచ్చరిక



హైదరాబాద్, (ప్రజా మంటలు): తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి పూర్తిగా విఫలమయ్యారని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తమ వైఫల్యాలను, అవినీతిని ఎండగడుతున్నందుకు బీఆర్‌ఎస్ పార్టీ మీద వాళ్లు అసహనంతో ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ వైఫల్యాలను ఎత్తిచూపడంలో మద్దతు పలికిన బీఆర్‌ఎస్ నాయకులు, సోషల్‌మీడియా వారియర్స్‌కు ఈ సందర్భంగా కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. గత రెండు రోజులుగా మనం చూసింది సుదీర్ఘమైన రాజకీయ కక్ష సాధింపుల ప్రహసనంలో తొలి అంకం మాత్రమే అని కేటీఆర్ అన్నారు. రానున్న రోజుల్లో అనేక విధాలుగా మిగతా 2లో..

## వారం రోజుల్లో కెటిఆర్ క్షమాపణలు చెప్పాలి

### లీగల్ నోటీసులకు సమాధానం ఇచ్చిన బండి సంజయ్



హైదరాబాద్, (ప్రజా మంటలు): కేటీఆర్ లీగల్ నోటీసులకు కేంద్రమంత్రి బండి సంజయ్ ఘాటుగా సమాధానం ఇచ్చారు. నోటీసుల్లో కేటీఆర్ ఆరోపణలు అవాస్తవమని అన్నారు. కేటీఆర్ పేరును తాను ఎక్కడా ప్రస్తావించలేదన్నారు. కేటీఆర్ తన లీగల్ నోటీసులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వ్యక్తిగతంగా ఎవరిపైన విమర్శలు చేయడం తన ఉద్దేశం కాదన్నారు.. రాజకీయాల్లో ఒకరినొకరు విమర్శలు చేసుకోవడం సహజమన్నారు. ఏడు రోజుల్లో కేటీఆర్ తన ఆరోపణలకు క్షమాపణలు చెప్పాలని లేకపోతే.. తాను చట్టపరమైన చర్యలు తీసుకుంటానని చెప్పారు. కేటీఆర్ నోటీసులకు బదులిచ్చా..తిరిగి తాను కూడా నోటీసులిస్తానని బండి సంజయ్ చెప్పారు. బూతులు తిట్టే వాళ్లు నోటీసులివ్వడమేంటని మిగతా 2లో..



## రిల్స్ చేస్తుండగా.. ఒక్కసారిగా దూసుకొచ్చిన రైలు

### బాలుడిని ఢీకొట్టిన రైలు.. తీవ్ర గాయాలు

ఢాకా, అక్టోబర్ 29 (ప్రజా మంటలు): సోషల్ మీడియాలో పాపులారిటీ కోసం నేటి యువత పాకులాట రోజురోజుకీ హద్దులు దాటుతుంది. అనేక మంది ప్రమాదకరంగా రీల్స్ చేస్తూ ప్రాణాలు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. తాజాగా ఇలాంటి మరో సంఘటన వెలుగులోకి వచ్చింది. కొందరు అబ్బాయిలు రైలు పట్టాల వద్ద టిక్ టాక్ రీల్ చేసేందుకు ప్రయత్నించారు. అయితే వెనుక వేగంగా వస్తున్న రన్నింట్ ట్రైన్‌తో వీరు వీడియో చిత్రించాలని అనుకున్నారు. కానీ అంతలో అనుకోని ప్రమాదం చోటు చేసుకుంది. వీరి వెనుక వేగంగా వచ్చిన మిగతా 2లో..

## ప్రజా నాడి




# 70 ఏళ్లు పైబడ్డ వారికి ఆయుష్మాన్ భారత్

### పథాకాన్ని ప్రారంభించిన ప్రధాని మోడీ - ఢిల్లీ, బెంగాల్లో అమలు చేయకపోవడంపై విచారం

న్యూఢిల్లీ, (ప్రజా మంటలు): దేశవ్యాప్తంగా 70 ఏళ్లు పైబడిన వారందరికీ రూ.5 లక్షల ఉచిత ఆరోగ్య బీమా సదుపాయం అందుబాటులోకి వచ్చింది. 'ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన' కింద తీసుకొచ్చిన ఈ సదుపాయాన్ని ప్రధాని నరేంద్రమోదీ మంగళవారం ప్రారంభించారు. ధన్వంతరి జయంతి, తొమ్మిదో ఆయుర్వేద దే సందర్భంగా ఈ పథకానికి ప్రధాని మోదీ శ్రీకారం చుట్టారు. కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆరోగ్య రంగానికి సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు, గర్భిణులు, చిన్నారుల వ్యాక్సినేషన్ కోసం ఉద్దేశించిన యూ-విన్ పోర్టల్ ను కూడా ఈ సందర్భంగా ప్రారంభించారు. దేశవ్యాప్తంగా ఆరు కోట్లమంది సీనియర్ సిటిజన్లకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని అంచనా. ఆయుష్మాన్ కార్డు ఉన్న వృద్ధులు కుటుంబ




ప్రాతిపదికన ఏటా రూ.5 లక్షల వరకు వైద్య సదుపాయం పొందుతారు. దీనికింద దరఖాస్తు చేసుకున్న వృద్ధులకు కొత్త కార్డులు అందిస్తారు. ఇప్పటికే ఆయుష్మాన్‌భారత్ పరిధిలో ఉన్న వృద్ధులకు ఇప్పుడు రూ.5 లక్షల అదనపు కవరేజీ లభిస్తుంది. కుటుంబంలో 70 ఏళ్లపైబడిన వారు ఇద్దరు ఉంటే వారికి సగం, సగం ప్రయోజనం వర్తిస్తుంది. ప్రైవేటు వైద్యఆరోగ్య బీమా, కార్మిక రాజ్య బీమా కింద ప్రయోజనం పొందుతున్నవారూ ఈ రూ.5 లక్షల ప్రయోజనం పొందొచ్చు. పథకంలో లబ్ది పొందేందుకు పీఎంజేఏవై మిగతా 2లో..

## పాలిట్రిక్స్

రోడ్డెక్కిన పోలీసులు
వెట్టిచాకిరి నిరసిస్తూ,
ఏక్ స్టేట్, ఏక్ పోలీస్
కావాలని నినదిస్తూ !
తలకు మించి భారంతో
ఎడాపెడా ఎంపికలు,
హామీలతో గద్దెక్కిన
సర్కారుకు సంకటాలు !

- న్యాలకంటి నారాయణ
9346200066

మొదటి పేజీ తరువాయి

## దీపావళి ముందు జన్వాడలో సారాబుడ్లు

తీసుకున్నాక వెనక్కి తగ్గేదే లేదని తేల్చిచెప్పారు. నవంబర్ 1వ తేదీన మూసీ పునరుజ్జీవం ప్రాజెక్టు పనులు మొదలు పెడుతున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. తొలుత బాపూఘాట్ నుంచి పనులు ప్రారంభించనున్నట్లు చెప్పారు. నవంబరులో ప్రాజెక్టు పనులకు టెండర్లు పిలుస్తామని చెప్పారు. ప్రాజెక్టు పనులపై ప్రతిపక్షాలతో చర్చలకు సిద్ధమన్నారు. త్వరలో అఖిలపక్ష సమావేశం నిర్వహించనున్నట్టు సీఎం తెలిపారు. భారాస నేతలు మూసీ పునరుజ్జీవంపై అభ్యంతరాలను తెలియజేయాలి. నన్ను కలవడానికి ఇబ్బంది అయితే మంత్రులు, అధికారులను కలిసి చెప్పొచ్చు. బాపూఘాట్ నుంచి వెనక్కి 21 కి.మీ అభివృద్ధి చేస్తాం. మల్లన్న సాగర్ నుంచి మూసీకి నీరు తరలిస్తాం. మల్లన్నసాగర్ నుంచి గోదావరి నీటి తరలింపునకు నవంబరులో టెండర్లు పిలుస్తాం. మూసీ అభివృద్ధి అధ్యయనానికి నగర ప్రజాప్రతినిధులను పంపుతాం. నగర ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లను సియోల్‌కు పంపుతాం. మూసీ పునరుజ్జీవంపై కావాలనే చర్చకు తెరలేపాను. ఈ చర్చ కారణంగా ప్రజలకు అవగాహన కలిగింది. మూసీని బాగు చేసేవాడొకడు వచ్చాడని ప్రజలకు తెలిసింది. ఈ ప్రాజెక్టు ద్వారా పర్యాటకం అభివృద్ధి చెందుతుందని సిఎం రేవంత్ వివరించారు. మూసీ కోసం భూమిలిచ్చేవారికి వందశాతం సంతృప్తి చెందేలా ప్యాకేజీ ఇస్తాం. ప్రజలను కష్టపెట్టి భూములు తీసుకోబోం. .బాపూఘాట్ దగ్గర బ్రిడ్జి కం బ్యారేజీ నిర్మిస్తామని తెలిపారు. బాపూఘాట్ దగ్గర అభివృద్ధి కోసం ఆర్మీ స్థలం అడిగామని చెప్పారు.15 రోజుల్లో ఎస్టీపీలకు టెండర్లు వేస్తామని తెలిపారు. మూసీ వెంట అంతర్జాతీయ వర్సిటీ, గాంధీ ఐడియాలజీ సెంటర్..రీక్రియేషన్ సెంటర్, నేచర్ క్యూర్ సెంటర్ ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. మల్లన్న సాగర్ నుంచి గోదావరి జలాలను తెచ్చి గండిపేటలో పోస్తామని తెలిపారు. దీనికి సంబంధించి ట్రంక్ లైన్ కోసం నవంబర్ మొదటి వారంలో టెండర్లు పిలుస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రాజెక్టును ఎన్జీవోలు వ్యతిరేకిస్తే అర్థం ఉంది. పదేళ్లు అధికారంలో ఉన్న భారాస ఎందుకు వ్యతిరేకిస్తుందో అర్థం కావట్లేదు. కేటీఆర్ ప్రపంచస్థాయి మేధావిని అనుకుంటారు. మూసీని బాగు చేసే అంశంలో కేటీఆర్ తన ఆలోచనలు చెప్పొచ్చు. అంతర్జాతీయ అవగాహన ఉన్న ఆయనకు మూసీని ఎలా బాగు చేయాలో తెలియదా? ఈ ప్రాజెక్టుపై కేటీఆర్ నుంచి సలహాలు ఆహ్వానిస్తున్నా. కేటీఆర్, హరీశ్‌రావు, ఈటల తమ ప్రతిపాదనలు తెలపాలి. నేను ఫుట్‌బాల్ ప్లేయర్‌ని.. గేమ్ ప్లాన్‌పై నాకు స్పష్టత ఉంది. 55 కి.మీ మూసీ పునరుజ్జీవం పూర్తయితే అద్భుతనగరం ఆవిష్కృతమవుతుందని వివరించారు. ముఖ్యమంత్రి అవ్వాలనుకున్న నా కల నెరవేరింది. ముఖ్యమంత్రి పదవి కంటే పెద్ద కలలు నాకు వేరే ఏమీ లేవు...అందువల్ల వచ్చిన అవకాశంతో మంచి చేయాలన్న సంకల్పంతో ఉందుకు సాగుతున్నామని అన్నారు. కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పులపాలు చేసినా.. నేను రుణమాఫీ చేశా. ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు ఇస్తున్నాం. సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం.. ఫీజు రీయింబర్స్ మెంట్ చేశాం అని అన్నారు.

## ఆరురోజులు తరువాత మెరుగుపడిన గాలిలో నాణ్యత



మండలి ప్రకారం.. మంగళవారం ఉదయం 9 గంటలకు దేశరాజధాని ఢిల్లీలో ఏక్యూఐ 272గా నమోదైంది. అత్యధికంగా ముండకా ప్రాంతంలో ఏక్యూఐ 327 తో అధ్వాన స్థితికి చేరినట్లు తెలిపింది. ఇక ఆనంద్ విహార్‌లో 318, అయా నగర్‌లో 313, వజీర్‌పూర్‌లో 307, పట్‌పర్ గంజ్‌లో 296, ఆర్కేపురంలో 295, రోహిణి ప్రాంతంలో 287, 2 లో 265, ఐటీవో ప్రాంతంలో 261, లోధీ రోడ్డులో 255, ఇందిరా గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ ప్రాంతంలో 247, అరబిందో మార్గ్‌లో 240గా ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ నమోదైనట్లు సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ తెలిపింది. ఎయిర్ క్వాలిటీ అండ్ వెదర్ ఫోర్‌కాస్టింగ్ అండ్ రిసెర్చ్ నివేదిక ప్రకారం.. గాలి నాణ్యత 447కు పడిపోవడం అంటే దాన్ని తీవ్ర వాయు కాలుష్యంగా పరిగణించవచ్చు. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 0-100 మధ్య ఉంటే గాలి నాణ్యత బాగా ఉండి, కాలుష్యం లేదని, 100-200 మధ్య ఉంటే గాలి నాణ్యత మధ్యస్తంగా ఉందని అర్థం. ఇక 200-300 మధ్య ఉంటే గాలి నాణ్యత అధ్వాన్నంగా ఉందని, 300-400 మధ్య ఉంటే గాలి నాణ్యత మరింత అధ్వాన్నంగా ఉందని, 400-500 మధ్య ఉంటే కాలుష్యం తీవ్ర స్థాయిలో ఉందని అర్థం చేసుకోవచ్చు.

కాగా, ఈ మధ్య ఢిల్లీలో వాయు కాలుష్యం ఆందోళనకరంగా మారుతున్న విషయం తెలిసిందే. గత వారం రోజుల నుంచిదేశరాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్రమవుతోంది. దీపావళి పండుగకు ముందే వాయు నాణ్యత దారుణంగా పడిపోయింది. పొరుగు రాష్ట్రాల్లో వ్యర్థాలను తగులబెడుతుండడంతో ఢిల్లీలో కాలుష్యం పెరిగింది. దీనికి తోడు పొగమంచు కూడా రాజధాని ప్రాంతాన్ని ఆవహించింది. దీంతో నగరంలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ అధ్వానస్థితికి చేరినట్లు కాలుష్య నియంత్రణ మండలి పేర్కొంది.

## వారం రోజుల్లో కెటిఆర్ క్షమాపణలు చెప్పాలి

బండి సంజయ్ ప్రశ్నించారు. కేటీఆర్ బావమరిది మందు దందాలో దొరికితే బీఆర్ఎస్ నేతలు ధర్నా చేయడమేంటని ప్రశ్నించారు. కేసీఆర్ లేకపోతే కేటీఆర్ ను ఎవరూ పట్టించుకోరన్నారు. బీజేపీ మూసీ ప్రక్షాళనకు వ్యతిరేకం కాదు ..కానీ పేదల జోలికి వస్తూ ఊరుకోమన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు అమలు చేసే వరకు వెంటాడుతామని చెప్పారు. బీఆర్ఎస్ ను నామ రూపాల్లేకుండా చేస్తామని బండి సంజయ్ హెచ్చరించారు.

## రేవంత్ ప్రభుత్వంతో అప్రమత్తంగా ఉండాలి

బురదజల్లేందుకు ప్రయత్నిస్తారని చెప్పారు. అందుకే ఈ కుట్రలు, వ్యక్తిగత దాడులు, అబద్ధపు ప్రచారాలను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. అక్రమ కేసులు పెడతారని.. డీప్‌ఫేక్ టెక్నాలజీతో వీడియోలు వదులుతారని.. పెయిడ్ ఆర్టిస్టులతో నాటకాలు వేస్తారని కేటీఆర్ అన్నారు. బీజేపీ, కాంగ్రెస్, టీడీపీలు తమ పెయిడ్ సోషల్‌మీడియా ట్రోల్స్ అందరూ మనపై దాడికి ఏకమవుతారని పేర్కొన్నారు. ఈ దాడులను చూసి ఆగం కావద్దని.. ప్రజా సమస్యలపై చేస్తున్న పోరాటంలో ఏ మాత్రం పక్కకు జరగవద్దని సూచించారు. తెలంగాణ ప్రజల బాగు కోసం మనం చేస్తున్న పోరాటాన్ని కొనసాగిద్దామని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ అవినీతి, అసమర్థత, ద్వంద్వ నీతిని ఎప్పటికప్పుడు బయటపెడదామని సూచించారు. ఆరు గ్యారంటీలు, 420 వాగ్దానాల అమలులో రేవంత్ ప్రభుత్వ వైఫల్యాన్ని ప్రజల ముందు పెట్టి ప్రజాక్షేత్రంలో శిక్షిద్దామని పిలుపునిచ్చారు.

## రిల్స్ చేస్తుండగా.. ఒక్కసారిగా దూసుకొచ్చిన రైలు

రైలు వారిలో ఓ బాలుడిని బలంగా ఢీ కొట్టింది. ఇందుకు సంబంధించిన భయానక వీడియో క్లిప్ ఒకటి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ షాకింగ్ ఘటన పొరుగు దేశమైన బంగ్లాదేశ్‌లోని రంగ్‌పూర్‌లో చోటు చేసుకుంది. బంగ్లాదేశ్‌లోని రంగ్‌పూర్‌లోని షింగిమారి రైల్వే బ్రిడ్జి వద్ద టిక్‌టాక్ వీడియో రికార్డ్ చేసేందుకు కొందరు అబ్బాయిలు చేరుకున్నారు. వారందరి వయసు 16 యేళ్లకు మించదు. అక్కడ పట్టాలపై రైలు రావడాన్ని గమనించి వీడియో చిత్రీకరణ ప్రారంభించారు. ఈ క్రమంలో వారంతా రన్నింగ్ రైలుకు చాలా దగ్గరగా నిలబడి ఉన్నారు. వీడియోలో నలుగురు అబ్బాయిలు కెమెరా ముందు పోజులు ఇవ్వడం కనిపిస్తుంది. ఇంతలో వేగంగా వచ్చిన రైలు ఓ బాలుడిని బలంగాఢీ కొట్టింది. అయితే అదృష్టవశాత్తు తీవ్రంగా గాయపడిన బాలుడు ప్రాణాలతో బయటపడినట్లు సమాచారం. ఈ వీడియోలో సదరు పిల్లల నిర్లక్ష్య ప్రవర్తన స్పష్టంగా కనిపిస్తుంది.

## 6 నుంచి సామాజిక, ఆర్థిక, కుల గణన సర్వే

ఆ లక్ష్యం మేరకు రాష్ట్రంలో వివిధ జాతుల సామాజిక, ఆర్థిక, ఆదాయ విద్యా, రాజకీయ స్థితిగతులను తెలుసు కోవాల్సిన అవసరం ఉందని, అప్పుడే మనం మన సమాజంలో సమానత్వం కోసం విధానాలను రూపొందించగలమని ఆయన అన్నారు. రాష్ట్రంలో సామాజిక సర్వే ఈ ఉదాత్తమైన లక్ష్యాన్ని సాకారం చేసుకుంటుందని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్లుగా మీ అందరికీ ప్రాధాన్యత ఉన్నదని, తమతమ జిల్లాలో లక్షలాది మంది ప్రజానీకానికి న్యాయం చేసేందుకు మీ సేవలు ఒక ప్రాతిపదికగా ఉంటుందని ఉప ముఖ్యమంత్రి అన్నారు. జిల్లా కలెక్టర్లు సర్వే ను పకడ్బందీగా నిర్వహించాలని ఆయన ఆదేశించారు. కలెక్టర్లు ఎన్యుమరేటర్లుగా ఉపాధ్యాయుల సేవలను వినియోగించుకోవాలని ఆయన పేర్కొన్నారు. వ్యక్తిగతంగా పర్యవేక్షించించడం, ప్రతి ఎన్యుమరేటర్‌కు ఎన్యుమరేషన్ బ్లాక్ మ్యాప్, గృహ సర్వే షెడ్యూల్, ఎన్యూమరేటర్స్ మాన్యువల్ అందే విధంగా చూసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. ఎన్యుమరేటర్లకు సమర్థవంతంగా శిక్షణ ఇవ్వాలని, వారికి కేటాయించిన సర్వే షెడ్యూల్‌లో చేర్చబడిన 50 ప్రశ్నలపై పూర్తి అవగాహన ఉండే విధంగా జిల్లా కలెక్టర్లు వారికి శిక్షణ ఇవ్వాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. ఎన్యూమరేటర్లు ముందుగా ఇంటి జాబితాను పూర్తి చేసి, పాఠశాల వేళల తర్వాత ప్రతిరోజూ 5-7 ఇళ్లను సందర్శించడం ద్వారా ఇంటి షెడ్యూల్‌ను ప్రారంభించాలని, సర్వేలో నిర్వహణను పటిష్టంగా చేపట్టి నాణ్యమైన అవుట్‌పుట్ పొందడానికి అవసరమైన సమయాన్ని కేటాయించాలని ఆయన పేర్కొన్నారు. ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లు, ఇతర సిబ్బందికి ఆకర్షణీయమైన వేతనం చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. సర్వే ను నిర్వహించడంలో క్షేత్ర స్థాయిలో గ్రామాలు, పట్టణాలను సందర్శించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. సర్వే నిర్వహణపై ప్రతి రోజు పర్యవేక్షక సిబ్బందితో సమీక్ష నిర్వహించాలని అన్నారు. సర్వే గురించి టామ్ టామ్ బీట్ ద్వారా ప్రతి గ్రామంలో ప్రకటించాలని అన్నారు. సామాజిక కుల గణనను ప్రచారం చేయడానికి మీడియాను సమర్థవంతంగా ఉపయోగించాలని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

## 70 ఏళ్లు పైబడ్డ వారికి ఆయుష్మాన్ భారత్




పోర్టల్ లేదా ఆయుష్మాన్ యాప్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఆయుష్మాన్ కార్డు సిద్ధమైన తర్వాత అధికారిక ఆమోదం లభించిన వెంటనే బీమా కార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఆధార్‌లో నమోదైన వయసు ఆధారంగా దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ ..రాజకీయ ప్రయోజనాలను ఆశించే ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్ ను ఢిల్లీ , పశ్చిమబెంగాల్ ప్రభుత్వాలు అమలు చేయడం లేదని అన్నారు. ఢిల్లీ, పశ్చిమబెంగాల్‌లో 70 ఏళ్లు దాటిన వారికి సేవలందించ లేకపోతున్నందుకు వారికి తాను క్షమాపణలు చెప్పుకుంటున్నానని అన్నారు. ఆయుష్మాన్ యోజనలో ఆ రెండు రాష్ట్ర ప్రభుత్వాలు చేరలేదనీ, రాజకీయ వృత్తికి సంబంధించిన అడ్డుగోడల కారణంగా వారికి తాను సేవ చేయలేకపోతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. సొంత ప్రజల ప్రయోజనాలను రాజకీయాల కోసం పణంగా పెట్టడం మానవత్వం అనిపించుకోదని హితవు పలికారు. వైద్య చికిత్స కోసం ఇళ్లు, భూములు, నగలు అమ్ముకున్న సందర్భాలు గతంలో చాలానే ఉండేవని, తీవ్రమైన వ్యాధుల విషయంలో అయితే చికిత్సకు అయ్యే ఖర్చు వింటేనే పేద ప్రజలు వణికిపోయే పరిస్థితి ఉండేదని ప్రధాని అన్నారు. పేద ప్రజలను వైద్యం చేయించుకోలేని నిస్సహాయత నుంచి బయటకు తీసుకురావాలనే ఆలోచన నుంచే ఆయుష్మాన్ బారత్ పథకం పుట్టిందని చెప్పారు.

## చైన్ లాగినందుకు చితకొట్టారు



లక్నో, అక్టోబర్ 29 (ప్రజా మంటలు):
రైలులో ఏసీ పని చేయడం లేదని రైలులోని పోలీసులకు ఓ ప్రయాణికుడు ఫిర్యాదు చేశాడు. కానీ ఎవరు పట్టించుకోలేదు. దీంతో చిర్రెత్తిపోయిన సదరు ప్రయాణికుడు ట్రైన్ ఎమర్జెన్సీ చైన్ లాగాడు. ట్రైన్ ఆగింది. దీంతో కోపోద్రిక్తులైన రైల్వే సిబ్బంది సదరు ప్రయాణికుడిని విచక్షణారహితంగా కొట్టి, రైలు నుంచి ఈడ్చుకెళ్లారు.. ఈ షాకింగ్ ఘటన పాట్నా-కోటా ఎక్స్‌ప్రెస్‌లోని కంపార్ట్‌మెంట్‌లో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అసలేం జరిగిందంటే.. పాట్నా-కోటా ఎక్స్‌ప్రెస్ 13237లోని ఏసీ కోచ్ బీ-6లో ప్రయాణిస్తున్న అనంత్ పాండే అనే ప్రయాణికుడు ఏసీ సరిగా పనిచేయడం లేదని సిబ్బందికి ఫిర్యాదు చేసిన ఘటన లక్నోలో చోటుచేసుకుంది. అయితే సిబ్బంది మాత్రం ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. దీంతో కోపోద్రిక్తుడైన అనంత్ రైలు అయోధ్య నుంచి బయలుదేరే సమయంలో చైన్ లాగాడు. ఆ తర్వాత కూడా విచారణకు రాకపోవడంతో మరో రెండు సార్లు ఇలాగు చైన్ లాగాడు. అప్పుడు రైలు రాత్రి 11:30 గంటలకు చార్‌బాగ్ స్టేషన్‌కు చేరుకుంది. అనంతరం రైలు టిక్కెట్ చెకింగ్ స్టాఫ్‌తో పాటు సుమారు 10 మంది అధికారులు పాండేపై దాడి చేసి అతనిని కోచ్ నుంచి బలవంతంగా ఈడ్చుకెళ్లారు. ఈ ఘటన అక్టోబర్ 28న చోటు చేసుకుంది.

## రైల్వే ప్రయాణికులకు ఇండియన్ రైల్వేస్ గుడ్‌న్యూస్

ఢాకా, అక్టోబర్ 29 (ప్రజా మంటలు):
దీపావళి పండగకు ముందు రైల్వే ప్రయాణీకులకు ఇండియన్ రైల్వేస్ గుడ్‌న్యూస్ చెప్పింది. దీపావళి పండుగ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో 200 కొత్త రైళ్లను ప్రకటించింది. పండగ వేళ దేశవ్యాప్తంగా ప్రజలు తమ స్వస్థలాలకు వెళ్తుంటారు. ఈ సమయంలో ఉండే రద్దీని దృష్టిలో ఉంచుకొని రైల్వేస్ ఈ కీలక ప్రకటన చేసింది. ప్రయాణీకులను సురక్షితంగా, సకాలంలో వారి గమ్య స్థానాలకు చేర్చేందుకు ఈ రైళ్లను ప్రవేశపెట్టింది. దేశంలోని అన్ని ప్రాంతాలకు ఈ ట్రైన్స్ నడపనున్నట్టు పేర్కొంది. న్యూఢిల్లీ, పాట్నా, అహ్మదాబాద్, లక్నో, రోహ్‌తక్, పూణే, ముంబైతో పాటు ఇతర ప్రధాన స్టేషన్లను అనుసంధానిస్తూ ఈ సర్వీసులను నడపనున్నట్టు పేర్కొంది. ఈ కొత్త రైళ్లకు తోడు పండుగ సీజన్‌లో మరింత మంది ప్రయాణీకుల సౌకర్యార్థం అక్టోబర్ 29, 30 తేదీల్లో ప్రత్యేక రైళ్లు నడపనున్నట్టు పేర్కొంది. రైళ్లకు సంబంధించిన సమాచారాన్ని ఎక్స్ ద్వారా వెల్లడించింది.

7000 ప్రత్యేక రైళ్లు

దీపావళి, ఛత్ పూజ సమయంలో ప్రయాణీకుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఈ సంవత్సరం 7,000 ప్రత్యేక రైళ్లు నడపనున్నట్లు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ గురువారం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ రైళ్ల ద్వారా రోజుకు అదనంగా రెండు లక్షల మంది ప్రయాణికులు రాకపోకలు సాగించే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. దీపావళి నేపథ్యంలో స్టేషన్లలో రద్దీని నియంత్రించేందుకు గత ఆదివారం ఇండియన్ రైల్వేస్ కీలక ప్రకటన చేసింది. ముంబైలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ టెర్మినస్, దాదర్, లోకమాన్య తిలక్ టెర్మినస్, థానే, కళ్యాణ్, పూణే, నాగ్‌పూర్‌తో సహా ఎంపిక చేసిన ప్రధాన స్టేషన్లలో ప్లాట్‌ఫారమ్ టిక్కెట్ల అమ్మకాలపై తాత్కాలిక ఆంక్షలు విధించింది. దీంతో ప్లాట్‌ఫామ్ టికెట్లను పరిమిత సంఖ్యలోనే విక్రయించనున్నారు. ఆదివారం ఉదయం ముంబైలోని బాంద్రా రైల్వే స్టేషన్‌లో తొక్కిసలాట నేపథ్యంలో రైల్వేస్ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ తొక్కిసలాట ఘటనలో పలువురు ప్రయాణికులు గాయపడ్డారు.

## శాసనసభ ఎన్నికల్లో డీఎంకే కూటమికి 200 సీట్లే లక్ష్యం

### ఆ పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్

చెన్నై, అక్టోబర్ 29 (ప్రజా మంటలు): రానున్న శాసనసభ ఎన్నికల్లో డీఎంకే కూటమి 200 నియోజకవర్గాల్లో ఘనవిజయం సాధించాలని, అదే తమ ప్రధాన లక్ష్యమని ఆ పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ పిలుపునిచ్చారు. తేనాంపేట డీఎంకే ప్రధాన కార్యాలయం అన్నా అరివాలయం కలైంజర్ అరంగంలో జరిగిన అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్‌ఛార్జిల సమావేశంలో ఆయన ప్రసంగించారు. 2026 అసెంబ్లీ ఎన్నికలను ఎదుర్కొనే దిశగా డీఎంకే సన్నాహాలను చేపడుతోంది. అసెంబ్లీ ఎన్నికల పనులను నిర్వర్తించేందుకుగాను 234 నియోజకవర్గాలకు పార్టీ తరఫున పరిశీలకులను ఇటీవలే స్టాలిన్ నియమించారు. వీరంతా ఆయా నియోజకవర్గాల్లో పార్టీ జిల్లా నేతలను కలుసుకుని, సమావేశాలల్లో పాల్గొని పార్టీ విజయానికి అనువైన వ్యూహరచన చేస్తున్నారు.

# పార్ములా ఈ కార్ రేస్ నిర్వహణలో నిధుల గోల్‌మాల్

### కెటిఆర్ వ్యక్తిగతంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహణ

### నిధుల గోల్‌మాల్‌పై ఎసిబికి మున్సిపల్ శాఖ ఫిర్యాదు

హైదరాబాద్,అక్టోబర్ 29(ప్రజా మంటలు):
పార్ములా ఈ కార్ రేస్ నిర్వహణకు సంబంధించి నిధుల గోల్‌మాల్ అంశం మళ్లీ తెరపైకి వచ్చింది. కెటిఆర్ మంత్రిగా ఉన్న సమయంలో ఫార్ములా వన్ కోసం పెద్ద ఎత్తున ప్రయత్నాలు సాగాయి. ఇందులో నిధుల దుర్వినియోగం జరిగినట్లు గుర్తించారు. దీంతో దీనిని పూర్తి రద్దు చేయాలని రేవంత్ సర్కార్ నిర్ణయించింది. ఈ క్రమంలో ఫార్ములా ఈ కార్ రేసింగ్ కోసం జరిపిన కేటాయింపులపై ఏసీబీకి మున్సిపల్ శాఖ అధికారులు ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారంపై విచారణ జరపాలని మున్సిపల్ శాఖ కోరింది. కోట్లల్లో నిధులు బదిలీలు జరగడంపై మున్సిపల్ శాఖ విచారణ కోరింది. నిబంధనలు పాటించకుండా ఎమ్ఏయూడీ నిర్వహణ సంస్థ ఎఫ్ఈఓకు రూ. 55కోట్ల చెల్లింపులు జరిగాయి. ఒప్పందంలో పేర్కొన్న అంశాలు పాటించకపోవడంతో ఫార్ములా ఈ రేసింగ్ సెషన్ -10 రద్దు అయ్యింది. బోర్డు, ఆర్థికశాఖ నుంచి ముందస్తు అనుమతి లేకుండానే రూ.55 కోట్లు విదేశీ సంస్థకు నిధుల చెల్లింపులు జరిగాయి. కాగా.. గత ఏడాది ఫిబ్రవరి-11న హైదరాబాద్‌లో హుస్సేన్‌సాగర్ చుట్టూ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 2.8 కి.మీ. ట్రాక్‌లో మొదటి ఫార్ములా-ఈ కార్ల పోటీ జరిగింది. సీజన్-9 ఫార్ములా-ఈ రేస్ నిర్వహణకు రూ.200 కోట్లు ఖర్చయింది. ఇందులో ఈవెంట్ నిర్వాహక సంస్థలైన గ్రీన్‌కో రూ.150కోట్లు, హైదరాబాద్ రేసింగ్ లిమిటెడ్ రూ.30 కోట్లు ఖర్చుచేశాయి. రహదారులు, ఇతర మౌలిక వసతులకు హెచ్‌ఎండీఏ రూ.20 కోట్లు ఖర్చు చేసింది. ఇది విజయవంతం కావడంతో 2024 ఫిబ్రవరి 10న మరోసారి నిర్వహించేందుకు ఫార్ములా-ఈ ఆపరేషన్‌తో ఎంఏయూడీ 2023 అక్టోబరులో ఒప్పందం కుదుర్చుకుంది. ఇందుకు హెచ్‌ఎండీఏ రూ.55 కోట్లు ఎఫ్ఈవోకు చెల్లించింది. ఈవెంట్‌కు రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఫెసిలిటేటర్‌గా ఉండి.. ఖర్చంతా ప్రైవేటు సంస్థలైన గ్రీన్కో, ఫార్ములా-ఈనే భరించాల్సి ఉంది. కానీ.. గత సీజన్‌లో ప్రధాన భాగస్వామిగా ఉన్న గ్రీన్కో సంస్థను తొలగించి దానిస్థానంలో రాష్ట్ర ప్రభుత్వం ఉండేలా సీనియర్ ఐఏఎస్ ఒకరు సొంత నిర్ణయం తీసుకున్నారు. ఆ సమయంలో రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉంది. అటు ప్రభుత్వ పెద్దలకు తెలియకుండా, ఎన్నికల సంఘం అనుమతి తీసుకోకుండా, కనీసం ఆర్థికశాఖ దృష్టికి తీసుకెళ్లకుండానే ఆ ఉన్నతాధికారి ఈవెంట్ నిర్వహణకు హెచ్‌ఎండీఏ నుంచి రూ. 55 కోట్లు ముందస్తు చెల్లింపులు చేశారు. ఒప్పందంలో పేర్కొన్న అంశాలను పాటించకపోవడంతో తాము హైదరాబాద్ రేస్ నుంచి తప్పుకొంటున్నట్లు అదే నెలలో ఎఫ్ఈవో ప్రకటించింది. అనంతరం 'సెషన్-10' రద్దయింది. ఫిబ్రవరి 10న ఈవెంట్ జరిగి ఉంటే హెచ్‌ఎండీఏపై రూ.200 కోట్ల భారం పడేది. కానీ, ఇంతలో విషయం బయటపడడంతో ప్రభుత్వం సీరియస్ అయ్యింది. ఫార్ములా-ఈ రేసుపై చట్టవిరుద్ధంగా నిర్ణయం తీసుకున్న అధికారికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నోటీసులు కూడా జారీ చేశారు. ఇదిలాఉండగా.. ఈ రేసింగ్‌లో నిధుల గోల్‌మాల్ అంశంపై విచారణకు అనుమతి కోరుతూ ప్రభుత్వానికి ఏసీబీ లేఖ రాసింది.



# శ్రీనివాస మంగాపురంలో పవిత్రోత్సవాలు

తిరుమల,అక్టోబర్29 (ప్రజా మంటలు): తిరుపతి శ్రీనివాసమంగాపురం కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో పవిత్రోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఆలయంలో మంగళవారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి పవిత్ర సమర్పణ చేశారు. స్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి, తోమాల సేవ, కొలువు, పంచాంగశ్రవణం, సహస్రనామార్చన నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారి ఉత్సవర్లను కల్యాణమండపంలోని యాగశాలకు వేంచేపు చేశారు. ఇందులో భాగంగా పుణ్యాహవచనం, పంచగన్యారాధన, రక్షాబంధనం, అన్నప్రానాయానం నిర్వహించారు. ఉదయం 11 నుంచి



మధ్యాహ్నం 12 గంటల వరకు ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వేడుకగా జరిగింది. ఉత్సవమూర్తులకు పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరినీళ్లతో విశేషంగా అభిషేకం చేశారు. అనంతరం మూలవర్లకు, ఉత్సవర్లకు శాస్త్రోక్తంగా పవిత్ర సమర్పణ చేశారు. సాయంత్రం స్వామి, అమ్మవార్లు తిరుచ్చిపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించారు. కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డిప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గోపీనాథ్, సూపరింటెండెంట్ రమేష్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గవర్నర్ నజీర్‌తో సిఎం చంద్రబాబు భేటీ

## అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలపై చర్చ

## దీపావళి శుభాకాంక్షలు తెలిపిన బాబు



విజయవాడ,అక్టోబర్29 (ప్రజా మంటలు): బడ్జెట్ సమావేశాలపై సిఎం చంద్రాబు గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు వివరించినట్లు సమాచారం. బుధవారం జరగబోయే అసెంబ్లీ సమావేశాల కార్యచరణ గురించి గవర్నర్‌కు సిఎం చంద్రబాబు వివరించినట్లు సమాచారం. అలాగే బడ్జెట్ సమావేశాలకు హాజరుకావాలంటూ గవర్నర్‌ను సీఎం చంద్రబాబు కోరినట్లు సమాచారం.గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌తో సీఎం చంద్రబాబు నాయుడు మంగళవారం సాయంత్రం రాజ్‌భవన్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్‌కు సీఎం చంద్రబాబు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. అసెంబ్లీ సమావేశాలతోపాటు రాష్ట్రంలో శాంతి భద్రతలపై గవర్నర్ జస్టిస్ నజీర్‌కు సీఎం వివరించినట్లు తెలుస్తుంది.గత సమావేశాల్లో పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టలేదన్న సంగతి అందరికి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ సమావేశాల్లో పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్దమైంది. అలాగే బడ్జెట్‌లో పొందుపరిచిన అంశాలను సైతం ఈ సందర్భంగా గవర్నర్‌కు సీఎం చంద్రబాబు వివరించినట్లు సమాచారం. అదే విధంగా ఇటీవల రాష్ట్రంలో చోటు చేసుకుంటున్న పరిణామాలను సైతం సీఎం హోదాలో చంద్రబాబు.. గవర్నర్‌కు వివరించారు. ముఖ్యంగా మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, అందుకు సంబంధించిన కేసులపై తీవ్ర రాజకీయ దుమారం రేగుతుంది. ఆ క్రమంలో నిందితులను అరెస్ట్ చేసిన అంశాలతోపాటు చట్టపరంగా వారిపై ప్రభుత్వం తీసుకున్న చర్యలను సైతం గవర్నర్‌కు సీఎం చంద్రబాబు వివరించారు. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ కానీ.. ఆయన పార్టీ ఎమ్మెల్యేలు కానీ ఈ అసెంబ్లీ సమావేశాలకు హాజరవుతారా? అనే సందేహం సర్వత్ర వ్యక్తమవుతుంది. ఈ అసెంబ్లీ సమావేశాలకు హాజరు కాకూడదని వైసీపీ నిర్ణయించినట్లు ఓ చర్చ నడుస్తుంది. ఈ అంశాలన్నింటిపై కూడా గవర్నర్‌తో సీఎం చంద్రబాబు చర్చించారని తెలుస్తుంది.

# సిఎం చంద్రబాబుతో కపిల్ దేవ్ భేటీ

## గోల్ఫ్‌కోర్స్ ఏర్పాటుపై ఆసక్తి

అమరావతి,అక్టోబర్29 (ప్రజా మంటలు): భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ కపిల్‌దేవ్..ఎపి సిఎం చంద్రాబను ఉండవల్లి నివాసంలో కలుసుకున్నారు. ఎపిలో గోల్ఫ్‌కోర్స్ ఏర్పాటుకు సంబంధించి చర్చించినట్లు సమాచారం. ఏసీఏ



అధ్యక్షుడు, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)తో కలిసి ఉండవల్లిలో సీఎం చంద్రబాబును కలిశారు. ఈ సందర్భంగా.. రాష్ట్రంలో గోల్ఫ్ కోర్స్ ఏర్పాటుపై చర్చించారు. సమావేశం అనంతరం కపిల్ దేవ్ మీడియాతో మాట్లాడారు. క్రీడలపై సీఎం చాలా ఆసక్తిగా ఉన్నారు. గోల్ఫ్ గురించి ప్రత్యేకంగా చర్చ జరిగింది. ఇండియన్ గోల్ఫ్‌కు అధ్యక్షుడిగా ఉన్నా. ఎక్కడ భూమి ఇస్తారనేది ప్రభుత్వానిదే నిర్ణయం. స్పోర్ట్స్ సిటీ ఇస్తే చాలా సంతోషిస్తా అని కపిల్ దేవ్ తెలిపారు. అనంతపురం, అమరావతి, విశాఖలో గోల్ఫ్‌కోర్సులు పెడతామని కేశినేని చిన్ని తెలిపారు. ఏపీ అంబాసిడర్‌గా ఉండాలని కపిల్‌దేవ్‌ను కోరాం. రాష్ట్రంలో గోల్ఫ్ అభివృద్ధి చేయాలనే యోచనలో ఉన్నాం. గోల్ఫ్ డ్రైవింగ్‌కు రేంజ్‌లు సిద్ధం చేస్తాం. తదుపరి సమావేశాల్లో దీనిపై నిర్ణయం తీసుకుంటాం. ఏపీ క్రీడాకారులు అంతర్జాతీయంగా ఆడేలా చేస్తాం. గ్రామీణ ప్రాంతాల్లో క్రికెట్ క్రీడాకారులను వెలికి తీస్తాం అని తెలిపారు.

ఆంధ్రప్రదేశ్‌లో గోల్ఫ్ కోర్స్ ఏర్పాటు, రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి విస్తృత కార్యక్రమాల గురించి చర్చలు జరిగినట్లు తెలుస్తోంది. సోమవారం రాత్రి విజయవాడకు చేరుకున్న టీమిండియా మాజీ కెప్టెన్, మంగళవారం సీఎం చంద్రబాబుతో సమావేశం అయ్యారు. కాగా, ప్రస్తుతం విశాఖపట్నంలో ముడసర్లోవలో ఓ గోల్ఫ్ కోర్టు ఉందనే సంగతి తెలిసిందే. అమరావతిలో మరో గోల్ఫ్ కోర్ట్ ప్లాన్ చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి.

# భారీగా గంజాయి పట్టివేత

అనకాపల్లి,అక్టోబర్29(ప్రజా మంటలు): కొత్తకోట పోలీస్ స్టేషన్ల పరిధిలో 448 కేజీల గంజాయి, రెండు కేజీల లిక్విడ్ గంజాయిని జిల్లా పోలీసులు పట్టుకున్నారు. రెండు వేర్వేరు ఘటనల్లో గంజాయి రవాణా చేస్తున్న ఆరుగురు నిందితులను అరెస్టు చేశారు. వారి నుంచి ఓ లారీ, బొలెరో వాహనం, కారు, ద్విచక్రవాహనం, ఐదు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.



పట్టుపడిన మత్తుపదార్థాల విలువ రూ.21లక్షలు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా నుంచి తుని మీదుగా కేరళ రాష్ట్రానికి గంజాయి సరఫరా చేస్తున్నారన్న పక్కా సమచారం మేరకు పోలీసులు దాడులు నిర్వహించారు. రెండు బృందాలుగా ఏర్పడి వి.మాడుగుల, కొత్తకోట సమీపంలో నిందితులను అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన వారిలో ఐదుగురు కేరళకి చెందిన వారి కాగా, ఒకరు చింతపల్లి వాసిగా పోలీసులు గుర్తించారు. నిందితులపై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశామని, దర్యాప్తు చేసి ఈ కేసుతో సంబంధం ఉన్న మిగతా వారినీ అరెస్టు చేస్తామని జిల్లా ఎస్పీ తుహీన్ సిన్హా తెలిపారు.

# పివి సింధుకు కేటాయించిన స్థలంపై వివాదం

## దానిని కాలేజీకే ఇవ్వాలని స్థానికుల పట్టు

విశాఖపట్నం,అక్టోబర్29 (ప్రజా మంటలు): విశాఖ నగరంలో బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధుకు కేటాయించిన స్థలం వ్యవహారంలో వివాదం చోటు చేసుకుంది. బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు అకాడమీ, స్పోర్ట్స్ స్కూల్‌కు గత ప్రభుత్వం తోటగురువులో స్థలాన్ని కేటాయించింది. అయితే ఆ స్థలంపై ప్రస్తుతం స్థానికులు ఆందోళనకు దిగారు. ఆ స్థలంలో జూనియర్ కాలేజ్ నిర్మించాలంటూ వారు నిరసనకు దిగారు. జూనియర్ కాలేజ్ కేటాయించాలంటూ ప్రభుత్వాన్ని ఇప్పటికే పలుమార్లు స్థానికులు కోరారు. ఈ వ్యవహారంపై ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం, ఇటు బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు ఎలా స్పందిస్తారో చూడాలి. 2021, జూన్‌లో అప్పటి జగన్ ప్రభుత్వం పీవీ సింధుకు విశాఖలో రెండు ఎకరాలు కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. విశాఖలో బ్యాడ్మింటన్ అకాడమీ, స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు చేసేందుకు గాను పీవీ సింధుకు ప్రభుత్వం భూమిని కేటాయించింది.

## టెట్ ఫైనల్ కీ విడుదల

అమరావతి,అక్టోబర్29(ప్రజా మంటలు): ఏపీలో ఇటీవల నిర్వహించిన ఉపాధ్యాయ అర్హత పరీక్షకు సంబంధించిన ఫైనల్ కీ ని పాఠశాల విద్యాశాఖ మంగళవారం రాత్రి విడుదల చేసింది. వెబ్‌సైట్‌లో టెట్ ఫైనల్ కీ ఉంటుందని సంబంధిత అధికారులు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 3 నుంచి 21వ తేదీ వరకు టెట్ పరీక్షలను నిర్వహించింది. అభ్యర్థుల అభ్యంతరాలను పరిశీలించిన తరువాత తుది కీ ని విడుదల చేసినట్లు ప్రకటించారు. టెట్‌కు మొత్తం 4,27,300 మంది దరఖాస్తు చేసుకోగా 3,68,661 మంది పరీక్షలకు హాజరయ్యారు.నవంబర్ 2న ఫలితాలను విద్యాశాఖ షెడ్యూల్ ప్రకారం ప్రకటించే అవకాశాలున్నాయి. నవంబర్ మొదటివారంలో మెగా డీఎస్సీ-2024 నోటిఫికేషన్ ఇవ్వాలని విద్యాశాఖ యోచిస్తోంది. డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ చేయనున్నారు.

# ఏ ఒక్కరూ డయేరియాతో మరణించకూడదు

## ప్రస్తుతం అదుపులో ఉందన్న మంత్రి అనిత

విజయనగరం,అక్టోబర్29 (ప్రజా మంటలు): విజయనగరం జిల్లాలో ఇకపై డయేరియాతో ఏ ఒక్కరూ మరణించ కూడదని, అటువంటి మరణాలు జరిగితే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత అధికారులను హెచ్చరించారు. డయేరియా ప్రస్తుతం అదుపులోకి వచ్చిందని, మరణాలపై విచారణ చేపడుతున్నామని తెలిపారు.




డయేరియా విజృంభించి పలువురు మృతి చెందిన నేపథ్యంలో మంత్రి అనిత రాష్ట్ర ఎంఎస్ఎంఇ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ తో కలిసి గుర్ల గ్రామంలో పర్యటించి బాధితులను పరామర్శించారు. కాలువలను, తాగునీటి పైప్ లైన్లను, పారిశుధ్యాన్ని పరిశీలించారు. భూగర్భ జలాల కలుషితం గురించి ఆరా తీశారు. అనంతరం కలెక్టరేట్‌లో పలుశాఖల అధికారులతో సమీక్షించారు. తరువాత మీడియాతో మాట్లాడుతూ వర్షాకాలం అనగానే డయేరియా, సీజనల్ వ్యాధులు సాధారణంగా వస్తాయని , ముందస్తు చర్యలతో వాటిని నివారించాలని తెలిపారు. వచ్చే 10 రోజులు అన్ని వాటర్ ట్యాంక్ లను శుభ్రపరచి, క్లోరినేషన్ చేయాలని తెలిపారు.గుర్లలో డయేరియా వచ్చిన వెంటనే ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమైందన్నారు. నీటి బావులు, చేతి బోర్లను వాడకుండా చర్యలు తీసుకున్నామన్నారు. ప్రస్తుతానికి పరిస్థితి అదుపులోకి వచ్చిందన్నారు. గత ప్రభుత్వం వలనే ఈ రోజు ఈ దుస్థితి వచ్చిందని, డ్రైనేజ్ పై నుండి, పక్క నుండి వాటర్ పైప్‌లు వేశారని, అందుకే నీరు కలుషితమైందని తెలిపారు. చెత్త మీద పన్ను వేసి, ఎక్కడ చెత్త అక్కడ వదిలేశారన్నారు. జగన్ శవ రాజకీయాలు మాట్లాడుతున్నారని, ఆయన ముఖ్యమంత్రి హయాంలో ఉన్న కాలంలో ఆల్లగడ్డ, కృష్ణా, నెల్లూరు , చిత్తూరు, కర్నూలు వంటి జిల్లాల్లో చాలా మంది డయేరియాతో చనిపోయారని, ఏ రోజూ వారిని పరామర్శ చేయడానికి వెళ్ల లేదని అన్నారు . ఈ రోజు రాజకీయంగా బురద జల్లాలని చూస్తున్నారని విమర్శించారు. జగన్ నష్ట పరిహారం ప్రకటిస్తున్నారుగాని ఇవ్వడం లేదని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ నిర్వీర్యం అయిందని అనడం సరైనది కాదని, ఆయన కేవలం ఎమ్మెల్యేమాత్రమేనని అయినా జెడ్ ప్లస్ కేటగిరి సెక్యూరిటీ ఇస్తున్నామని తెలిపారు. జగన్ అమ్మ వద్దు-ఆస్తి ముద్దు అంటూ వ్యవహరిస్తున్నారని, తల్లికి, చెల్లికి విలువ ఇవ్వని వాడు, రాష్ట్ర ప్రజలకు ఏమి విలువ ఇస్తాడని అన్నారు. జగన్ జైలులో ఉన్నప్పుడు ఆయన తరుపున బయట పాదయాత్ర చేసిన ఏకైక మహిళ షర్మిలన్నారు. సొంత బాబాయిని చంపేసి, సొంత చెల్లితో రాజకీయం చేశాడని విమర్శించారు. అవినాష్ రెడ్డి, భారతి రెడ్డి, తన గురించి మాట్లొడద్దని షర్మిలను భయ పెడుతున్నాడని అన్నారు. రాజకీయాలకు పనికి రానీ ఏకైక వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని విమర్శించారు. తాము డైవర్షన్ రాజకీయాలు చేయడం లేదని, అధికారంలో ఉన్న తమకు ఆ అవసరం లేదని అన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులను జగన్ తన సొంత అవసరాలకు ఖర్చు చేశారని ఆరోపించారు. గ్రామాలను అభివృద్ధి చేయలేదన్నారు. అందువల్లే వైసిపి సర్పంచ్‌లే ప్రభుత్వంపై కోర్టుకు వెళ్లారని అన్నారు. సమావేశంలో జిల్లాకు చెందిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు, పలువురు ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.



# హనుమకొండ జిల్లా అంబేద్కర్ సంఘం జిల్లా కో కన్వీనర్ గా సాతురి రాజమౌళి..

ఎల్కతుర్తి అక్టోబర్ 29 (ప్రజా మంటలు) : తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం హనుమకొండ జిల్లా కో కన్వీనర్ గా సాతురి రాజమౌళిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం ఒక ప్రకటనలతో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనాల కోసం అహర్నిశలు కృషి చేసే వ్యక్తి అంబేద్కర్ ఆశయలను అమలు పరచడంలో తన వంతు బాధ్యతగా యువకులను మేధావులను చైతన్యవంతం చేసి తమ ఆశయ సాధనకై కృషి చేసే వ్యక్తి సాతూరి రాజమౌళి అని వారు అన్నారు. తదనంతరం నూతనంగా ఎన్నుకోబడిన హనుమకొండ జిల్లా కో కన్వీనర్ సాతూరి రాజమౌళి మాట్లాడుతూ నాకు సహకరించి పెద్దలకు అంబేద్కర్ యొక్క సిద్ధాంతాలను ముందుకు తీసుకు పోవడంలో అలాగే హనుమకొండ జిల్లా లోని ప్రతి మండలాలలో గ్రామ గ్రామాలను తిరుగుతూ అంబేద్కర్ కమిటీలను ఏర్పరిచి అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తామని నాకు సహకరించి నాకు ఇంత పెద్ద పదవి ఇచ్చినందుకు రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం కు రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకల చేరాలకు వివిధ మండలాల నుండి గ్రామాల నుండి వచ్చిన అంబేద్కర్ వారసులకు యువకులకు మేధావులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# బహుజన సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత మర్రిపల్లి శ్రీదేవి



హైదరాబాద్ అలతపబర్ 27 (ప్రజా మంటలు) : బహుజన సాహిత్య అకాడమీ 2024 సంవత్సరానికి తమ జాతీయ అవార్డు గ్రహీతగా మర్రిపల్లి శ్రీదేవిని ఎంపిక చేసింది. గత 20 ఏళ్లుగా శ్రీదేవి చేస్తున్న సంఘసేవకు గుర్తింపుగా ఈ గౌరవం లభించినది. 27 వ తేదీన హైద్రాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన భవన్ లో జరిగిన బి ఎస్ ఏ జాతీయ సదస్సులో ఈ పురస్కారాన్ని వారికి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి సినీ గీత రచయిత మౌనశ్రీమల్లిక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సంఘసేవలో పాల్గొంటున్న బహుజన వ్యక్తులను గుర్తించి గత ఏడేళ్లుగా వారికి బి ఎస్ ఏ జాతీయస్థాయి అవార్డును అందజేస్తోందని ఆ సంస్థ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ తెలియజేశారు. సమాజానికి బీసీ, ఎస్సి, ఎస్టీ, మైనారిటీలు చేస్తున్న సేవలకు గుర్తింపు తేవాలనే ఉద్దేశ్యంతో తమ అకాడమీ సామాజిక, సాహిత్య, కళా రంగాల్లో ప్రతిభ కనబరచిన బహుజనులకు ఈ అవార్డు ప్రదానం చేస్తోందని ఆయన అన్నారు. బుద్ధి మాంద్యంతో పుట్టిన పిల్లల ప్రవర్తన, హావభావాలకు అర్థాలు తెలియక వారిని కన్నవారు తికమకపడుతుంటారు. వారి భాష అర్థమయ్యేలా ఆ తల్లిదండ్రులకు మర్రిపల్లి శ్రీదేవి సూచనలు ఇస్తుంటారు. సెరిబల్ పాల్సీ బాధిత పిల్లల విద్య, స్పీచ్ థెరపీ , బిహేవియర్ థెరపీపై అధ్యయనం చేసిన శ్రీదేవి ఆ తల్లిదండ్రులకు ఉండవలసిన ఓపిక, సహనం, పదాలు పలికించే విధానం తదితర అంశాలపై సలహాలు అందిస్తారు. ఇలాంటి పిల్లలను కన్నామే అని బాధపడేవారికి మనోధైర్యం కలిగించి, పిల్లలను తీర్చిదిద్దే విధానాలు నేర్పించారు. శ్రీదేవి కృషి వల్ల పిల్లలు కొందరు మామూలు స్థాయిని చేరుకున్న సందర్భాలు కూడా ఉన్నాయి. సామాజిక సేవలో ఇదొక విశిష్టమైన అంశంగా పేర్కొనాలి. సాధారణ గృహిణి అయిన శ్రీదేవి ఇప్పటికే పలు సంస్థల నుండి గౌరవాన్ని అందుకున్నారు. తన పని తాను చేసుకుంటూ ఉండగా ఆ విషయాన్ని తెలుసుకొని బహుజన సాహిత్య అకాడమీ తనకు జాతీయ అవార్డు ఇవ్వడం ఆనందంగా ఉందని శ్రీదేవి అన్నారు. ఈ అవార్డు తన సేవ విస్తృతికి తోడ్పడుతుందని, తన బాధ్యతను మరింత పెంచుతుందని అన్నారు. తనకు తెలిసిన విజ్ఞానాన్ని పంచడానికి ఎప్పటికి సిద్ధంగా ఉంటానంటూ అవార్డు ఇచ్చిన సంస్థ నిర్వాహకులకు ధన్యవాదాలు తెలియజేశారు.

# రాజస్థాన్‌లో ఘోర బస్సు ప్రమాదం

## 12మంది మృతి...40మందికి పైగా క్షతగాత్రులు

జయపుర,అక్టోబర్29(ప్రజా మంటలు): రాజస్థాన్ లోని సీకర్ జిల్లాలో మంగళవారం జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో 12 మంది మృతి చెందగా, 40 మందికి పైగా గాయపడ్డారు. సాలాసర్ నుంచి వస్తున్న ప్రైవేటు బస్సు లక్షణ్‌గఢ్‌కు దాటిన తర్వాత ఒక కల్వర్ట్‌ను ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. క్షతగ్రాతులను లక్ష్మణ్ గఢ్‌లోని ఆసుపత్రిలో చేర్చగా పలువురి పరిస్థితి ప్రమాదకరంగా ఉంది. సాలాసర్ నుంచి వస్తున్న బస్సు మధ్యాహ్న లక్ష్మణ్‌గఢ్ వద్ద అదుపుతప్పి ఒక కల్వర్ట్‌ను ఢీకొన్నట్టు జిల్లా ఎస్పీ భువన్ భూషణ్ తెలిపారు. 12 మంది ప్రాణాలు కోల్పోగా పెద్ద సంఖ్యలో గాయపడ్డారని, వారిని లక్ష్మణ్‌గఢ్, సీకర్ ఆసుపత్రుల్లో చేర్చామని చెప్పారు. కాగా, ఏడుగురు ప్రయాణికులు లక్ష్మణ్‌గఢ్‌లో మృతిచెందినట్టు ఎస్‌కే ఆసుపత్రి వైద్యులు తెలిపారు. మొత్తం 27 మంది పేషెంట్లు తమ ఆసుపత్రికి వచ్చారని, ఇద్దరు మార్గమధ్యంలోనే మృతిచెందగా, చికిత్స అందిస్తుండగా మరో ముగ్గురు ప్రాణాలు కోల్పాయారని తెలిపారు. ఏడుగురు పేషెంట్లను తదుపరి చికిత్స కోసం జైపూర్‌కు పంపుతున్నామని, ప్రస్తుతం 22 నుంచి 23 మంది తమ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నారని వివరించారు. సీకర్ జిల్లాలో బస్సు ప్రమాద ఘటనలో పలువురు ప్రాణాలు కోల్పోవడంపై ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ విచారం వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులకు తక్షణ సాయం అందించాల్సిందిగా అధికారులను ఆదేశించారు.

# ప్రమాదకారకాలైన టపాసుల పట్ల అవగాహన అవసరం



రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494



టపాసులకు ఆద్యులు చైనీయులు. క్రీ.పూ. 200 సం. లోనే వెదురు (బాంబూ) టపాకాయలు వాడినట్లు ఆధారాలు ఉన్నాయి. దాన్ని చైనా బాషలో బాజు అంటారు. పేలుతున్న వెదురు అని అర్థం. తుపాకి మందు కని పెట్టేంత వరకు

వెదురు టపాసులనే చైనా వారు వాడేవారు. క్రీ.శ. 600ల ప్రాంతంలో చైనా వారు తుపాకి మందుని కనిపెట్టారు. గన్ పౌడర్ లేక బ్లాక్ పౌడర్ రసాయన ప్రేలుడు పదార్థం. ఇది గంధకం, చార్కోల్, పోటాషియం నైట్రేట్ ల మిశ్రమం. దీన్ని సాల్ట్ పౌడర్ అంటారు. ఇది మండినప్పుడు 427 నుంచి 464డిగ్రీల ఉష్ణం వెలువడుతుంది. దీని తరువాత చేసేవారు అందుకే టపాసులకు బాజు పేరు స్థిరపడి పాయింది. క్రీ.శ. 900వ సం.లో చైనా నుండి టపాసులు ఇంగ్లాండు అరబ్బు దేశాలు, భారత దేశానికి చేరుకున్నాయి.

మనదేశంలో టపాకాయల పరిశ్రమ తమిళనాడులోని శివకాశిలో విస్తరించివుంది. దేశంలోని టపాకాయల ఉత్పత్తిలో 70% శివకాశిలోని 1000కి పైగా పరిశ్రమలలో తయారవు తున్నది. పరిశ్రమలలో పనిచేసే వారు ముఖ్యంగా పసిపిల్లలు. వారిలో 4 నుంచి 16 సం.లోపు వారు 30% మంది వున్నారు. అందులో 90% మంది ఆడ పిల్లలు, పేద పిల్లలు, వెనుకబడిన తరగతివారు. చేతులకు ఎలాంటి రక్షణ కవచాలు (గ్లౌజులు) లేకుండా ప్రమాదకర రసాయన పదార్థాలలో టపాసులు తయారు చేస్తున్నారు పిల్లలు. రసాయనాల వల్ల శ్వాసకోశ సంబంధ వ్యాధులు, చర్మ వ్యాధులతో బాధ పడుతున్నారు. ప్రభుత్వ చట్టాలు ఎన్ని వున్నా పిల్లలు చేసే ఈ చాకిరీని అరికట్టలేక పోతున్నారు.

1991లో శివకాశిలో ఓ ఫ్యాకల్టీలో జరిగిన ప్రేలుడు వల్ల 39 మంది చనిపోయారు. 65 మంది గాయపడ్డారు. 2009, జూలైలో జరిగిన ప్రమాదంలో 40 మంది చనిపోయారు. ఆగస్టు 2011లో ఫ్యాక్టరీ ప్రమాదంలో 7 మంది చనిపోగా ఐదుగురు గాయపడ్డారు. సెప్టెంబర్ 2012 ప్రమాదంలో 40 మంది చనిపోగా 38 మంది గాయ పడ్డారు. ఇవి అధికారిక లెక్కలు కాగా, నిజానికి ఎక్కువగానే ప్రమాదాలు జరిగి వుంటాయి.

టపాకాయలు కాల్చడం వల్ల పర్యావరణం దెబ్బతింటుంది. గాలి కాలుష్యం, శబ్ద కాలుష్యం, రసాయన కాలుష్యం చాలా ఎక్కువగా వుంది. టపాసులు కాల్చినప్పుడు శబ్దం 140 డెసీబెల్స్ దాటుతోంది. ఆరోగ్య పరంగా శబ్దాలు 125 డెసిబెల్స్ దాట కూడదు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం టపాకాయల శబ్ద తీవ్రత 125 డెసిబెల్స్ దాట కూడదు. కానీ టపాకాయల తయారీ కంపెనీలు నియమాన్ని పాటించడం లేదు. ఈ శబ్దాల వల్ల తాత్కాలిక చెవుడు, శాశ్వత చెవుడు ఏర్పడు తున్నది. అధిక శబ్దం వల్ల వినికిడి సమస్యలు, రక్తపోటు, గుండెపోటు, నిద్రలేమి లాంటి సమస్యలు వస్తున్నాయి. ఎన్నో రకాల ప్రమాదాలు పొంచి వున్నాయి. టపాకాయలు కాల్చడంలో అగ్ని ప్రమాదాలు కోకొల్లలు. చేతిలో చిచ్చుబుడ్డి పేలడం, ఒళ్ళుకాలడం, బట్టలు కాలి పోవడం జరుగుతూనే వుంటాయి. చాలా మంది ఆ వెలుగు చూడలేక కళ్ళు పోగొట్టుకున్న సందర్భాలు అనేకం.

దీపావళి సందర్భంగా టపాకాయలు కాల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించడం ద్వారా ప్రమాదాలు జరగకుండా నివారించవచ్చు. టపాకాయలు కాల్చేటప్పుడు ఏమాత్రం నిర్లక్ష్యం చేస్తే పెద్ద ప్రమాదాలు సంభవిస్తాయి. బాణ సంచాలను ఇంటిలో కాల్చ కూడదు. ఇంటికి దూరంగా బహిరంగ ప్రదేశాలలో కాల్చడం వల్ల ప్రమాదాలు జరగకుండా ఉంటాయి.

టపాకాయలు కొన్నిసార్లు అవి పేలకుండా ఆగిపోతాయి. వాటిని వెంటనే వెళ్లి పట్టుకోవడం లాంటివి చేయకూడదు. ముందుగా వాటిపై నీటిని పోయడం వల్ల వాటి నుంచి ఎలాంటి ప్రమాదం జరిగే అవకాశం ఉండదు. టపాకాయలు కాల్చేటప్పుడు ముఖ్యంగా ఆల్కహాల్ శానిటైజర్ లను వాడి టపాకాయలను వెలిగించ కూడదు.

## వెలిగే దీపాలు..

కార్మికుల కర్షకుల నవ్వులే
దీపావళి పండుగ వెండి వెలుగులవుతాయి
కర్షకుడి దిగుబడి
కార్మికుడి కూలిడబ్బులు
చిచ్చుబుడ్డిలా నిండుగా చిమ్మితేనే
మొహాలు మతాబుల్లా వెలిగిపోతాయి
అనూహ్య విలయాలు
పనులు దొరకని కరువులు
మేఘమల్లే కమ్మితే
బతుకులు తడిసిన టపాసులవుతాయి
రైతుకి గిట్టుబాటు ధర
శ్రామికుడికి శ్రమకు తగ్గ ధర
దొరికిన రోజు వాళ్ళ
జీవితాలు కాకరపువ్వొత్తుల్లా వెలిగిపోతాయి
రైతులు మట్టినే నమ్ముకున్నా
కార్మికులు శ్రమనే అమ్ముకున్నా
వాళ్ళ కుటుంబాలు
మూడు పూటలా అన్నం తినగలిగే రోజు
దేశ భవిష్యత్తు తారాజువ్వలా
నిప్పులు చిమ్ముకుంటూ
సువిశాల నింగిలోకి దూసుకుపోతుంది...!!

భీమవరపు పురుషోత్తమ్
9949800253

## మా జీవితాల్లో వెలుగులెప్పుడో..

మా బతుకులెప్పుడూ
భూచక్రాల్లా పుడమిపై
గిరగిరా తిరగడమే తప్ప,
తారాజువ్వల్లా నింగిలోకెగిసేదెప్పుడో?

మతాబుల్లా ఆగి ఆగి వెలిగే మా
జీవితాల్లో
చిచ్చుబుడ్డుల్లా ఆగని వెలుగులు
కలిగేదెప్పుడో?

కటిక పేదరికంతో తడిసిన
మా బతుకులెప్పుడూ,
అప్పుడప్పుడు తుస్సుమని పేలే
తాటాకు టపాకాయిల్లా తప్ప,
ధాం ధాం అంటూ
లక్ష్మీ బాంబుల్లా మోగేదెప్పుడో?

మా కళ్లల్లో ఎప్పుడూ
తరగని కష్టాలే తప్ప,
"కాకర పువ్వొత్తు"ల వెలుగులు చూసి
గంతులేసే బాలుని నేత్రాల్లోని
ఆనందాలెప్పుడో?

మా నడికొప్పు చిల్లుల్లోంచి కురిసే
వానచినుకులను చూడ అలవాటుపడ్డ
నయనాలుజి
పెన్సిళ్లనుండి జాలువారే
వెండి ముత్యాలను
చూసి ఆనందించేదెప్పుడో?

జీవితాంతం శ్రమైకజీవులమై
వెలుగులు నింపడమే తప్ప
కాంతుల్లేని మా జీవితాల్లో
ఆనంద దీపావళులు
వెలిగించుకొనేదెప్పుడో?

దీపాల వెలుగులను
జగానికందించే మేము
గంపెడు చీకట్లు ముసిరిన
మా ఇళ్లను దీపావళి వెలుగులతో
నింపేదెప్పుడో?

(బాణసంచా కర్మాగారాల్లో ప్రాణాలు
అరచేతిలో పెట్టుకుని
పనిచేసే కార్మికులకు సంఘీభావంగా)

వేమూరి శ్రీనివాస్
తాడేపల్లిగూడెం,
9912128967

## కవితలకు, సాహిత్య వ్యాసాలకు ఆహ్వానం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు అర్థవంతమైన కవితలను ప్రచురిస్తున్నాం. ప్రతి సోమవారం సాహిత్య వ్యాసలను ప్రచురించనున్నాం. తెలుగు సాహిత్యమే కాకుండా ప్రపంచ సాహిత్య పరిచయం చేసే వ్యాసాలను, విమర్శ లను పంపగలరాని కోరుతున్నాం.

మీ రచనలు prajamantalu@gmail.comకు పంపండి. -ఎడిటర్.

## దీపావళి వేడుకలు అయోధ్య సిద్ధం

### సరయూ నదీ తీరంలో 'దీపోత్సవ్'

### లక్షలాది దీపాలు వెలిగించాలని నిర్ణయం

అయోధ్య,అక్టోబర్29 (ప్రజామంటలు): దీపావళి వేడుకలకు పవిత్ర పుణ్యక్షేత్రం అయోధ్య నగరం ముస్తాబవుతోంది. ఒకేసారి లక్షలాది దీపాలు వెలిగించి ప్రపంచ రికార్డు సృష్టించేందుకు సిద్ధమైంది. ఏటా దీపావళి పర్వదినానికి ముందు రోజు అయోధ్యలోని సరయూ నదీ తీరంలో 'దీపోత్సవ్' కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటారు. ఇందులో భాగంగానే గతేడాది ఏకంగా 25 లక్షల దీపాలు ఒకేసారి వెలిగించి గిన్నిస్ వరల్డ్ రికార్డు సృష్టించింది. అయితే ఈ ఏడాది 28 లక్షల దీపాలతో కొత్త ప్రపంచ రికార్డు నెలకొల్పాలని యూపీ ప్రభుత్వం భావిస్తోంది. ఇందులో భాగంగానే అక్టోబర్ 30న జరిగే దీపోత్సవ్ వేడుకలకు అయోధ్యా నగరి ముస్తాబవుతోంది. సరయూ నదీ తీరంలో దీపోత్సవానికి ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. మొత్తం 51 ఘాట్‌లలో ఒకేసారి 28 లక్షల దీపాలు వెలిగించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. 30 వేల మంది వాలంటీర్లు ఈ దీపోత్సవం కార్యక్రమంలో భాగం కానున్నారు. ఇక రామ మందిరం నిర్మాణం తర్వాత తొలి సారి జరుగుతున్న దీపావళి పండుగ కావడంతో ఈ దీపోత్సవాన్ని మరింత అద్భుతంగా నిర్వహించాలని యూపీ సర్కార్ భావిస్తోంది. ఇందులో భాగంగానే రామ మందిర సముదాయాన్ని పూలు, విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరి స్తున్నారు. బుధవారం సాయంత్రం 6:30 గంటలకు యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్.. సరయూ హారతి ఇస్తారు. అనంతరం నది ఒడ్డున దీపోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమానికి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ ప్రతినిధులు హాజరుకానున్నారు. ఈ కార్యక్రమాన్ని మొత్తం డ్రోన్ కెమెరాలతో చిత్రీకరిస్తూ దీపాలను లెక్కించనున్నారు. ఈ దీపోత్సవానికి అన్ని శాఖల మంత్రులు, ప్రభుత్వ అధికారులు హాజరుకానున్నారు. కార్యక్రమం అనంతరం లేజర్ షో ఏర్పాటు చేశారు.

## అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో తటస్థ వైఖరి

### వాషింగ్టన్ పోస్ట్ వెల్లడి

న్యూయార్క్,అక్టోబర్29 (ప్రజామంటలు): మరో వారంలో అగ్రరాజ్యం అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు జరగనున్న క్రమంలో ప్రచారం వేడెక్కుతోంది. పోటాపోటీ ప్రచారంలో ఇద్దరూ దూసుకుపోతున్నారు. ఈ ఎన్నికల్లో డెమోక్రటిక్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిగా ప్రస్తుత ఉపాధ్యక్షురాలు కమలా హారిస్, రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిగా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బరిలోకి దిగారు. ఇరువురూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. గెలుపే లక్ష్యంగా ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలు చేసుకుంటున్నారు. ఇక ఈ ఎన్నికల వేళ.. యూఎస్‌కు చెందిన ప్రముఖ వార్తాపత్రిక వాషింగ్టన్ పోస్ట్ ఊహించని షాక్ ఇచ్చింది. అధ్యక్ష ఎన్నికల్లో ఇద్దరు అభ్యర్థుల్లో ఎవరికీ మద్దతు ఇవ్వకూడదని వాషింగ్టన్ పోస్ట్ నిర్ణయించింది. ఈ నిర్ణయంతో వాషింగ్టన్ పోస్ట్ దాదాపు 2 లక్షల మంది సబ్‌స్క్రైబర్లను కోల్పోవాల్సి వచ్చింది. మరోవైపు వాషింగ్టన్ పోస్ట్ నిర్ణయాన్ని పత్రిక యజమాని, అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ సమర్థించారు. అధ్యక్ష ఎన్నికల్లో క్రిడ్ ప్రోకోకు తావు లేదన్నారు. విశ్వసనీయత పెంచేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేశారు. సోమవారం మధ్యాహ్నం నాటికి 2 లక్షల మందికిపైగా వాషింగ్టన్ పోస్ట్ డిజిటల్ సబ్‌స్క్రిప్షన్‌లన రద్దు చేసినట్లు ఎన్‌పీఆర్ మీడియా అవుట్‌లెట్‌ను ఊటంకిస్తూ ఓ నివేదిక తెలిపింది. అన్ని రద్దులు వెంటనే అమలులోకి రావని ఎన్‌పీఆర్ నివేదిక పేర్కొంది. ఇక ఈ సంఖ్య పేపర్ చెల్లింపు సర్క్యులేషన్‌లో ఉన్న 2.5 మిలియన్ల సబ్‌స్క్రైబర్‌లలో 8 శాతంగా ఉన్నట్లు తెలిపింది. ఇందులో ప్రింట్ మీడియా కూడా ఉన్నట్లు పేర్కొంది. అలాగే పలువురు కాలమిస్టులు వాషింగ్టన్ పోస్ట్‌కు రాజీనామా చేసినట్లు ఎన్‌పీఆర్ నివేదించింది. అయితే, ఈ నివేదికపై స్పందన కోసం రాయిటర్స్ చేసిన అభ్యర్థనకు వాషింగ్టన్ పోస్ట్ నిరాకరించింది.

## నేడు అంతర్జాతీయ పొదుపు దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం..

### పొదుపు భవిష్యత్తు తరాలకు బంగారుఘని



మనదేశంలో అక్టోబర్ 30వ తేదీన ప్రపంచ పొదుపు దినోత్సవం జరుపుకుంటాము. ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ పొదుపు దినోత్సవాన్ని అక్టోబర్ 31వ తేదీన నిర్వహిస్తారు. దీన్ని 'ఇంటర్నేషనల్ డే ఆఫ్ సేవింగ్స్'గా ప్రపంచ దేశాలు ఆచరిస్తున్నాయి. పొదుపు లక్ష్యం, పొదుపు అవసరాన్ని చాటి చెప్పేందుకు, పొదుపును ప్రోత్సహించడానికి ఆ రోజు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. మన దేశంలో ప్రపంచ పొదుపు దినోత్సవాన్ని అక్టోబర్ 30న ఘనంగా నిర్వహిస్తారు. ముందు తరాల వారితో పోలిస్తే ప్రస్తుతం పొదుపుపై ప్రజల్లో చాల అవగాహన పెరిగింది. సాధారణంగా ఎవరైనా డబ్బు ఆదా చేయడం అనేది పెద్దలనుంచి, తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల నుంచి నేర్చుకుంటారు. మన వనరులను ఒక్కసారిగా, పూర్తిగా వాడకుండా బాధ్యతను గుర్తించి, తెలివిగా, జాగ్రత్తగా, భవిష్యత్తు అవసరాల కోసం ఒక క్రమ పద్ధతిలో ఉపయోగించడాన్నే పొదుపు యొక్క ముఖ్య ఉదేశ్యం. పొదుపు చేయాలి అనే ఆలోచనను విస్తృతం చేయడానికి ఇటలీ దేశంలో మొదటిసారిగా 1924 లో మొదటి అంతర్జాతీయ సమావేశం ఏర్పాటు చేసి ప్రపంచవ్యాప్తంగా పొదుపును ప్రోత్సహించాలి అనే లక్ష్యంతో డబ్బును ఆదాచేయాలి, పొదుపు మార్గాలను ప్రోత్సహించడానికి, కాలానుగుణంగా మారుతున్న పరిస్థితులకు జీవనాన్ని కొనసాగించాలి అనే నినాదంతో ప్రపంచవ్యాప్తంగా పొదుపు దినోత్సవాన్ని జరుపుకోవాలి అనే తీర్మానాలకు అన్ని దేశాలనుంచి అనూహ్యమైన స్పందన రావడం వలన 1925 నుంచి ప్రపంచ పొదుపు దినోత్సవాన్ని జరుపుకుంటున్నాయి, ఈ పొదుపు సమావేశాలను నిర్వహించకముందే, ఇతర దేశాలు పొదుపు ఆలోచనను గ్రహించకముందే 1921లోనే స్పెయిన్ , అమెరికా దేశాలు ఎవరికీ వారు వారి దేశ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పొదుపు దినోత్సవాన్ని జాతీయ స్థాయిలో ప్రారంభించాయి. మారుతున్న పరిస్థితులు, విభిన్న రకాల మహామారులు, ఎప్పుడు ఎలా సంభవిస్తాయి తెలియని వాతావరణ పరిస్థితులు, దేశ ఆర్థిక పరిస్థితులు, ప్రజల ఆర్థిక వనరుల గురించి అర్థం చేసికొని భవిష్యత్తు తరాల భవితను కాపాడడానికి చేయాల్సిన బాధ్యలను గుర్తెరిగి డబ్బులు ఆదా చేయడంతోపాటు పొదుపు మార్గాలపైనా పూర్తిస్థాయి అవహగానా పెంచుకోవాలి. దేశ ఆర్థిక సామజిక పరిస్థితులను గమనించి ప్రభుత్వాలు చిన్నప్పటినుంచే విద్యార్థులకు పొదుపుపైన అవహగానా కలిపించాలి, వాళ్ళ పాఠ్యాంశాలలో పొదుపు విషయాన్ని పాఠంగా నేర్పించాలి. చిన్నప్పటినుంచే పొదుపును నేర్పించడం వలన ఆర్థిక క్రమశిక్షణ పెరుగుతుంది, వాళ్ళ జీవితాలకు వారధిగా ఏర్పడుతుంది, దేశానికి రక్షణగా మారుతుంది. మారుమూల గ్రామాలలో సైతం ప్రజలలో అవగాహనా కలిపించేలా ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలను రూపొందించి వాళ్లకు అర్థం అయ్యేలా వివరించడానికి అవగాహనా సదస్సులు విస్తృతంగా నిర్వహించాలి. బ్యాంకింగ్ మరియు తపాలా శాఖ సంయుక్తంగా దేశంలో ప్రతి పల్లెను, పట్నంలో స్వచ్ఛంద సేవాసంస్థలు సహాయంతో అన్ని ప్రాంతాలలో అవగాహనా శిబిరాలను ఏర్పాటు చేసి వారికి పొదుపు వలన కలిగే ఉపయోగాలను ప్రచారం చేస్తూ పొదుపులో భాగస్వామ్యం అయ్యేలా ముమ్మర ప్రయత్నాలు చేయాలి. పొదుపు మనిషికే కాదు, దేశానికే భద్రత కల్పిస్తుంది.

డాక్టర్. వై. సంజీవ కుమార్,
ఫౌండర్ %డ% ప్రెసిడెంట్,
స్కై ఫౌండేషన్.
9393613555,



## డీఎస్పీ రఘు చందర్ ను సన్మానించిన ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ నాయకులు

గొల్లపల్లి/ జగిత్యాల అక్టోబర్ 29 (ప్రజా మంటలు) : కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఉత్కృష్ట అవార్డుకు అర్హులైన డిఎస్పి రఘు చందర్ ను పుష్ప గుచ్ఛముతో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన అత్యున్నతమైన అవార్డును జగిత్యాల డీఎస్పీకి రావడం జగిత్యాల జిల్లా వాసులందరికీ ఎంతో గర్వకారణమని హర్షం వ్యక్తం చేశారు అంతేకాకుండా డిఎస్పి గా జగిత్యాల జిల్లాకు వచ్చినప్పటి నుండి లాండ్ ఆర్డర్ పనిచేస్తుందని కొనియాడారు ఈ కార్యక్రమంలో నల్ల శ్యామ్, నక్క విజయ్ కుమార్,కాళ్ల సత్తయ్య ,కాంపల్లి గంగాధర్, దూలూరి వంశీ, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన పాస్టర్స్, ఈవెంజలిస్ట్ సంఘ సభ్యులు..



జగిత్యాల అక్టోబర్ 29 (ప్రజా మంటలు) : జగిత్యాల అర్బన్ మండలంలో క్రైస్తవుల స్మశాన వాటిక స్థలం మరియు కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు భూమిని కేటాయించాలని కోరుతూ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ను జగిత్యాల అర్బన్ రూరల్ మండలం పాస్టర్స్ మరియు ఈవెంజలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కలిసి వినతిపత్రాన్ని అందజేసారు. దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి, కలెక్టర్ దృష్టికి తీసుకెల్లానని, గత ఏడాది జగిత్యాల పట్టణ టి ఆర్ నగర్ లో సర్వే నెంబర్ 437 లో మైనార్టీలకు 10 ఎకరాల 10 గుంటల స్థలం కేటాయించడం జరిగింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఛైర్మెన్ డా.అర్. జీవరత్నం,ప్రెసిడెంట్ డా.యం. బెంజిమెన్, ప్రధాన కార్యదర్శి సి హెచ్ వెస్లీ,కోశాధికారి అశోక్ పాల్,తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందకుంటలో ధన్వంతరి జయంతి



ఇల్లందకుంట అక్టోబర్ 29 (ప్రజా మంటలు) : ఇల్లందకుంట మండల నాయి బ్రాహ్మణ కమిటీ ఆధ్వర్యంలో వారి కులానికి చెందిన. ముల పురుషుడు శ్రీ వైద్య నారాయణ ధన్వంతరి జయంతి వేడుకలు నిర్వహించారు. సంఘ నాయకులు చిత్ర పటానికి పూలమాల వేసి కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ 50 ఏళ్ళు నిండిన చేతి వృత్తి దారులకు ప్రభుత్వం పించన్లు ఇవ్వాలని చట్ట భద్రతోనే నాయి బ్రాహ్మణ కులానికి రక్షణ గా జీవో ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు కోత్వాల తిరుపతి, ప్రధాన కార్యదర్శి మురహారి రాజు, గౌరవ అధ్యక్షులు కురిమిండ్ల చిరంజీవి, జంపాల రితేష్, యువసేన అధ్యక్షులు మురహారి అనిల్, ప్రధాన కార్యదర్శి విజయ గిరి మహేష్, ఉపాధ్యక్షులు మురహారి రమేష్, కోశాధికారి శ్రీ రాముల కిషన్, విజయ గిరి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతంగా నిర్వహించాలి

### నవంబర్ 6 నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ

### సమీక్షించిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క





జగిత్యాల అక్టోబర్ 29 (ప్రజా మంటలు) : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు మధిర తహసిల్దార్ కార్యాలయం నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై సమీక్షించారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు తయారు చేసిన ప్రణాళిక, సర్వే ఉద్దేశం, జిల్లా స్థాయిలో కలెక్టర్ లు తీసుకోవాల్సిన చర్యలు మొదలగు అంశాలను ఉప ముఖ్యమంత్రి వివరించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే (సామాజిక ,ఆర్థిక ,విద్య ,ఉపాధి, రాజకీయ, కుల సర్వే ) నిర్వహణ విధి విధానాలను క్యాబినెట్ సమావేశంలో చర్చించి ఆమోదించామని అన్నారు. ఈ సర్వేలో ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి రాజకీయ, కుల వివరాలను సేకరిస్తామని అన్నారు. సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం సమన్వయంతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ల బాధ్యతలు స్పష్టంగా తెలియజేసామని, ఏ ఇండ్లు మిస్ కాకుండా ఇండ్ల జాబితా ప్రక్రియ పూర్తి చేయాలని, షెడ్యూల్ రూపకల్పన, స్టికర్, అవసరమైన సామాగ్రి సేకరణ పూర్తి చేయాలని ఆదేశించారు







# కనీసం మూడు డి ఎ లనైనా మంజూరు చేయాలి

### తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టి పి టి ఎఫ్)డిమాండ్..

జగిత్యాల అక్టోబర్ 29 (ప్రజా మంటలు) : అర్బన్ మరియు గ్రామీణ మండలాల్లో టి పి టి ఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి, సమస్యలను సేకరించడంతోపాటు, సభ్యత్వ నమోదు చేపట్టారు. కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల జిల్లా అధ్యక్షులు బోగ రమేష్ మాట్లాడుతూ, ఇప్పటివరకు ఐదు డిఏలు పెండింగ్ లో ఉండగా, సాక్షాత్తు ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన టీజీఇజెఏసి సమావేశంలో, కనీసం మూడు డీఏలనైనా ప్రకటిస్తారని, ఎదురుచూసినటువంటి ఉద్యోగ- ఉపాధ్యాయులకు తీవ్ర నిరాశ మిగిల్చిరని, రెండు డీఏ ల పేరుతో ఒకటి ప్రస్తుతం, మరొకటి మార్చిలో అని చెప్పడాన్ని టి పి టి ఎఫ్ తరఫున తీవ్రంగా నిరసిస్తున్నామని అన్నారు. 317 జీవో ద్వారా వారి స్థానికతను కోల్పోయి, ఇతర జిల్లాలకు పంపించినటువంటి ఉపాధ్యాయులందరిని విడతల వారీగా నైనా, వారి సొంత జిల్లాలకు వెళ్లే ఏర్పాటు కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న టి పి టి ఎఫ్ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కుల రాంచంద్రం మాట్లాడుతూ, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు ఓటు హక్కు కల్పించాలని, నెలల తరబడి పెండింగ్ లో ఉన్న అన్ని రకాలైన బిల్లులను వెంటనే చెల్లించుటకు తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఇట్టి కార్యక్రమంలో జగిత్యాల జిల్లా టీపీటీఎఫ్ నాయకులు గొడుగు రఘుపతి యాదవ్,కూరగాయల చంద్రశేఖర్, ఎడ్ల గోవర్ధన్, మహమ్మద్ ఫక్రోద్దీన్,గొల్లపెల్లి సత్యనారాయణ, సంతోష్ కుమార్ వేముల సుధాకర్ ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ తొలి, మలి దశ చరిత్రను భవిష్యత్ తరాలకు అందుబాటులో ఉంచాలి


### ఎం సి ఆర్ హెచ్ ఆర్ డి లోని సెంటర్ ఫర్ తెలంగాణ స్టడీస్ కృషి చేయాలి

### రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ చిన్నారెడ్డి పిలుపు



హైదరాబాద్ అక్టోబర్ 29 (ప్రజా మంటలు) : తెలంగాణ సంస్కృతి, చరిత్ర తెలంగాణ స్వరాష్ట్ర సాధన ఉద్యమ ఘట్టాల నేపథ్యాన్ని విస్తృత స్థాయిలో ప్రజలకు వివరించేందుకు సెంటర్ ఫర్ తెలంగాణ స్టడీస్ కృషి చేయాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ ( ఎం సి ఆర్ హెచ్ ఆర్ డి ) లో సెంటర్ ఫర్ తెలంగాణ స్టడీస్ విభాగం అధిపతిగా కెప్టెన్ పాండురంగారెడ్డి బాధ్యతలు తీసుకున్న కార్యక్రమానికి చిన్నారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ గొప్పతనం, చారిత్రక విశిష్టతను రాబోయే తరం తెలుసుకునే విధంగా రచనలు అందుబాటులో ఉండే విధంగా తెలంగాణ చరిత్రకారులు, కవులు, రచయితలు, సంస్థలు, ఉద్యమకారులు కృషి చేయాలని సూచించారు. తెలంగాణ ఉద్యమ తొలి, మలిదశ ఘట్టాలు, మలిదశ ఉద్యమాన్ని రగిలించిన తన నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల సంతకాల సేకరణ, తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకత గురించి కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీకి వివరించిన ఘట్టాలను, చరిత్రను కూడా రాబోయే తరానికి అందుబాటులో ఉంచాలని చిన్నారెడ్డి సూచించారు. ఈ సందర్భంగా ఎం సి ఆర్ హెచ్ ఆర్ డి డైరెక్టర్ జనరల్ శశాంక్ గోయల్ తో చిన్నారెడ్డి భేటీ అయ్యారు. తెలంగాణ చరిత్రకు సంబంధించిన రచనలను హెచ్ ఆర్ డీ సంస్థ ద్వారా ప్రచురించాలని శశాంక్ గోయల్ ను చిన్నారెడ్డి కోరగా, అందుకు ఆయన సమ్మతించారు. ఈ సందర్భంగా ఎం సి ఆర్ హెచ్ ఆర్ డి సెంటర్ ఫర్ తెలంగాణ స్టడీస్ అధిపతి కెప్టెన్ పాండురంగారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ చిన్నారెడ్డిని సన్మానించి జ్ఞాపికను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఎంసిఆర్ హెచ్ఆర్డి అధికారి మాధవి రావులపాటి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద బాధితుడి వైద్యానికి1.29 లక్షల సాయం ఫేస్ బుక్ మిత్రుల ఔదార్యం



ధర్మపురి అక్టోబర్ 29 (ప్రజా మంటలు) : గత నెలలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల పాలైన బాలుని వైద్యం కోసం ఫేస్ బుక్ మిత్రులు రూ. 1.29 లక్షలు సాయం అందించి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. ధర్మపురి మండల కేంద్రానికి చెందిన నార వేణి కుమార్ మమత దంపతులకు ఓ కుమారుడు , ఓ కూతురు ఉండగా కుమార్ దుబాయి లో కూలి పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. సెప్టెంబర్ 15 న జరిగిన రోడ్డు ప్రమాదంలో కూతురు శ్రీనిధి మరణించగా, కుమారుడు మల్లికార్జున్ కు కాలు ,చెయ్యి విరగడంతో పాటు తీవ్ర గాయాలయ్యాయి.వైద్యానికి లక్షలాది రూపాయలు ఖర్చులు బారంగా మారాయి. వీరి పరిస్థితిని తెలుసుకున్న ధర్మపురికి చెందిన సామాజిక సేవకుడు రేణికుంట రమేష్ అక్టోబర్ 3 న వీరికి సాయం అందించాలని ఫేస్ బుక్ లో పోస్ట్ చేశారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన ఎన్నారైలు, ఇతరులు బాలుడి తల్లి మమత బ్యాంకు ఖాతాకు రూ. 1.29 లక్షలు విరాళాలు అందించారు. వాటిని స్థానిక తహసిల్దార్ కృష్ణ చైతన్య మంగళవారం యూనియన్ బ్యాంక్ మేనేజర్ ఆశిష్ తో కలిసి మమతకు అందించారు.



## కోరుట్ల డిపోలో ఆదర్శ ఉద్యోగులకు ప్రగతి చక్రం పురస్కారాలు

కోరుట్ల అక్టోబర్ 29 (ప్రజా మంటలు) : కోరుట్ల డిపో గ్యారేజ్ లో అత్యధిక ప్రతిభ కనబరిచిన కండక్టర్లు, డ్రైవర్లు,మెకానిక్ లకు ప్రగతి చక్రం పురస్కారాలను మరియు క్యాష్ అవార్డులను డిపో మేనేజర్ మనోహర్ అందజేశారు. అవార్డు గ్రహీతలను ఆదర్శంగా తీసుకొని మిగతా ఉద్యోగులు కూడా తమదైన శైలిలో అత్యధిక ప్రతిభ కనబరిచి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఆఫీస్ సూపర్డెంట్ గంగారం, ఫైనాన్షియల్ డిప్యూటీ సూపర్డెంట్ బాబు, ట్రాఫిక్ సూపర్డెంట్ వర్జిలాల్, అసిస్టెంట్ మెకానికల్ ఫోర్ మెన్ ఖాన్, సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ శేఖర్ మరియు ట్రాఫిక్ మరియు గ్యారేజ్ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ 14వ సామాజిక తనిఖీ..







గొల్లపల్లి అక్టోబర్ 29 (ప్రజా మంటలు) : మండల కేంద్రంలో స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా ఏప్రిల్ 1 , సం 2023 నుండి మార్చి 31 ,సం2024 వరకు నిర్వహించిన పనులకు సంబంధించి 14వ సామాజిక తనిఖీ బృందం ఆయా గ్రామాలలో తనిఖీ చేసి గ్రామసభలు ప్రజావేదిక, ఎంపీడీవో రాంరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా సామాజిక తనిఖీలో భాగంగా మొత్తం ఖర్చు చేసింది నాలుగు కోట్ల 32 లక్షల 31 వేల ఎనిమిది వందల అరవై తొమ్మిది రూపాయలు, కూలీలకు నాలుగు కోట్ల 20 లక్షల 15 వేల 165 రూపాయలు చెల్లించారు, మెటీరియల్ కోసం 12,16, 704 రూపాయలు చెల్లించడం జరిగింది. ఈ తనిఖీల్లో కొన్ని సందర్భాల్లో ఒక గ్రామంలో రైతులకు మట్టి తరలింపు విషయంలో రైతులకు మట్టి చేరలేదు కానీ రికార్డుల ప్రకారం మట్టి తరలించినట్టు రికార్డులు రాసి దానికి సంబంధించిన డబ్బులను విత్ డ్రా చేశారు కొన్నిచోట్ల ఉపాధి హామీ కూలీలు పనిలోకి రాకుండా సంతకాలు చేసి డబ్బులు ఇవ్వడం జరిగింది ఓ గ్రామంలో 3321 రూపాయలు ఉపాధి హామీ కూలీలు పనిచేయకుండానే డబ్బులు తీసుకోవడం జరిగిందని తేలింది. కొన్ని గ్రామాల్లో ఏపీవో సంతకం లేకుండా కూడా డబ్బులను విత్ డ్రా చేయడం జరిగింది. వాటిని ఉపాధి హామీ కూలీలకు కూడా పంపిణీ చేశారు. ఇలా చాలా తప్పులు జరుగుతున్నాయి. కావున ఇలాంటి తప్పులు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బందిపై ఉందని డి ఆర్ డి ఓ సిహెచ్ మదన్మోహన్ అన్నారు. ఈ సామాజిక తనిఖీలో మొత్తం రికవరీ సొమ్ము1,41,642.00 రూపాయలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ సిహెచ్ మదన్మోహన్, తహసిల్దార్ వరంధన్, అంబుడ్స్ మన్ అధికారి కృష్ణారెడ్డి, ఎంపీడీవో సామ రామ్ రెడ్డి, ఎంపీ ఓ సురేష్ రెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ ప్రభాకర్ రావు, విజిలెన్స్ అసిస్టెంట్ మేనేజర్ దేవేందర్ రెడ్డి, ఎస్ఆర్పి పాండురంగ, ఏపీవోలు వేణు, అనిల్, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్స్, టెక్నికల్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతినెల 30న పౌర హక్కుల దినం జరపాలి తెలంగాణ అంబేద్కర్ సంగం డిమాండ్



ఎల్కతుర్తి అక్టోబర్ 29 (ప్రజా మంటలు) : ప్రతి నెల 30న పౌర హక్కుల రోజున జరపాలని కోరుతూ, తెలంగాణ అంబేద్కర్ సంగం రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం. మేకల చేరాలు ఎల్కతుర్తి మండల అధ్యక్షులు ఆర్య రాజు ఆధ్వర్యంలో మండల తహసిల్దార్ కు కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఎస్సీ ఎస్టీ లపై అనేక రకాల వివక్షత రూపంలోనూ కొనసాగుతున్నాయని ప్రభుత్వాలు జరుగుతున్న సమస్యలు పరిష్కారం కోసం భారత రాజ్యాంగం పట్ల పౌరుని యొక్క హక్కుల పట్ల అవగాహన కులాల పేరుతో మతాల పేరుతో విమర్శిచే పరిస్థితులు కులం పేరుతో దాడులు జరుగుతున్నాయని వారు అభిప్రాయపడ్డారు. భారత రాజ్యాంగం 14వ అధికార ప్రకారం అందరూ సమానులే అన్న ఆలోచన తీసుకురావాలి ప్రతి నెల సివిల్ రైట్ రోజును పౌర హక్కుల దినాన్ని రెవెన్యూ అధికారులు సమక్షంలో జరగకపోవడం గ్రామాలలో ఉన్న ప్రజలందరూ సమానమే అనే భావన లేకుడు పోవడం వల్ల ఎక్కువ తక్కువ అనే పేరుతో ఇంకా అనేక రాజకీయ ప్రలోభాలకు గురి అయ్యే ఒకరిపై ఒకరు దాడులు చేసుకొని అవమానపరచుకునే పరిస్థితులు ఎదురవుతున్నాయని కాబట్టి ఎలుకతుర్తి మండలంలోని గ్రామాలలో ప్రతి నెల 30 అధికారికంగా అధికారులు జరపాలని వారు డిమాండ్ చేశారు ఇప్పటికీ 75 సంవత్సరాల స్వతంత్రం భారతదేశంలో మనిషిని మనిషిగా చూడలేని పరిస్థితులు పై అవగాహన జరపాలని వారు కోరారు.

## లైసెన్స్ నిబంధనల మేరకే టపాసులు దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలి



**లైసెన్స్ లేకుండా విక్రయిస్తే**
**చట్ట ప్రకారం కఠిన చర్యలు**
**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

జగిత్యాల అక్టోబర్ 29 (ప్రజా మంటలు) :
దీపావళి పండుగను పురస్కరించుకొని టపాసులు దుకాణాలు నిర్వహించేవారు లైసెన్స్ ఉన్నవారు మాత్రమే నిబంధన మేరకే షాపులు ఏర్పాటు చేసుకోవాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. ఎలాంటి అగ్ని ప్రమాదాలు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా దుకాణాలు ఏర్పాటు చేసే ప్రదేశంలో సరైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జనవాసాలు లేని బహిరంగ ప్రదేశాలలో మాత్రమే టపాకాయల షాపుల ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. టపాసులను జనావాసాలలో ఎట్టి పరిస్థితుల్లో నిలువ చేయరాదని ఇలా నిలువ చేసే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని సూచించారు. దుకాణాల సమీపంలో ఇసుక, నీరు, ఫైర్ ఎక్స్‌ట్రిమిషన్‌లు ఉంచాలని సూచించారు. బాణసంచా విక్రయించే వ్యాపారులతో పాటు టపాకాయలు కాల్చే ప్రజలు కూడా తగిన జాగ్రత్తలు పాటించాలని పేర్కొన్నారు. అనుమతి లేకుండా బాణసంచా నిల్వ చేసినా, తయారు చేసినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. దీపావళి సందర్భంగా పిల్లలు, పెద్దలు టపాసులు కాల్చే సమయంలో సరైన జాగ్రత్తలు తీసుకొని పండగను ప్రశాంత వాతావరణ%శీ%లో జరుపుకోవాలని సూచించారు.

## పోలీస్ అమరవీరుల సంస్మరణ లో బాగంగా రక్తదాన శిబిరం

**రక్తదానం చేయడానికి అందరు ముందుకు రావాలి**

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్**



జగిత్యాల అక్టోబర్ 29 (ప్రజా మంటలు) :
పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా మంగళవారం ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రక్తదానం చేయడానికి పోలీసు అధికారులు మరియు సిబ్బందితో పాటు స్థానిక యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ మెగా రక్తదాన శిబిరం ద్వారా 50 యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగింది. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారంతో ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.
అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.... పోలీస్ అమరవీరుల సంస్మరణలో భాగంగా ప్రతీ సంవత్సరం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరము నిర్వహిస్తున్నామన్నారు. పోలీస్ అమరవీరులను ఎప్పటికీ మర్చిపోకుండా,నిత్యం గుర్తు చేసుకోవడానికి జిల్లాలో పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పోలీసులు చేపడుతున్న ఇట్టి కార్యక్రమాలకు యువత నుండి అనూహ్య స్పందన రావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ప్ర
తీ మూడు నెలలకు ఒకసారి ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం ద్వారా తాజాగా శరీరంలోకి కొత్త రక్తం ఉత్పత్తి అయ్యి ఆరోగ్యంగా ఉంటామని సూచించారు. కావున ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడడటానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, పోలీస్ అదికారులను అభినందించారు. ఈ కార్యక్రమాలలో అడిషనల్ ఎస్పీ భీం రావ్, డిఎస్పీ రఘు చంధర్, టౌన్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్ , ఆర్.ఐ వేణు , మరియు ఎస్.ఐ లు, జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సెక్రటరీ మంచాల కృష్ణ, కార్యనిర్వాహక కమిటీ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది, యువకులు పాల్గొన్నారు.

## కలియుగంలో అపర బ్రహ్మలు డాక్టర్లు..

**టీఎన్జీవో ప్రెసిడెంట్ ప్రభాకర్**

సికింద్రాబాద్, అక్టోబర్ 29 (ప్రజామంటలు) :
ఆపదలో ప్రాణాలు కాపాడి మరో జన్మ ను ప్రసాదించే డాక్టర్లు అపర బ్రహ్మలని గాంధీ ఆసుపత్రి టీ ఎన్ జీ వో యూనిట్ ప్రెసిడెంట్ గంట ప్రభాకర్ యాదవ్ అన్నారు. గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రొఫెసర్ రాజకుమారి జన్మదిన వేడుకలను కాన్ఫరెన్స్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సూపరింటెండెంట్ కు పుష్పగుచ్ఛం అందచేసి, శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ డా.సునీల్,ఏడీ ఫ్లోరెన్స్ మెర్లిన్,ఆర్ ఎం వో%-%1 డా.శేషాద్రి, శ్రవణ్, భావన,విశ్వనాథ్ పాల్గొన్నారు.



## ముమ్మాటికి అసమర్థుడు మాజీ ఎమ్మెల్యే వోడితల సతీష్ కుమార్

**చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక పొన్నం ప్రభాకర్ పై విమర్శలు**

**మంజూరు చేసిన నిధుల పై చర్చకు సిద్ధమా?**

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి**

ఎల్కతుర్తి అక్టోబర్ 29 (ప్రజా మంటలు) :



హుస్నాబాద్ నియోజకవర్గం చేస్తున్నటువంటి అభివృద్ధి పనులను తెస్తున్నటువంటి నిధులను జీర్ణించుకోలేక ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహించబోమని రెండుసార్లు హుస్నాబాద్ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించి ఎటువంటి నిధులు తీసుకురాకుండా కెసిఆర్ కుటుంబానికి సన్నిహితము అంటూ వొడితల కుటుంబం పబ్బం గడుపుకొన్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేన రెడ్డి విమర్శించారు.
ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ హుస్నాబాద్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ గౌడ్ కరీంనగర్ ఎమ్మెల్యే నా లేక హుస్నాబాద్ ఎమ్మెల్యే అనడం 9 నెలల కాలం వ్యవధిలో పొన్నం ప్రభాకర్ గౌడ్ పై ఓడిపోయిన భ్రమలో మాట్లాడడం తన అసమర్థకు నిదర్శనమని అన్నారు. రెండుసార్లు ఎమ్మెల్యే గెలిచి ఎటువంటి అభివృద్ధి చేయకుండా, మరోసారి తెలంగాణ సెంటిమెంట్ ను వాడుకొని గెలుస్తామనుకున్నా, హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పారని, 9 సంవత్సరాల కాలం పాటు అభివృద్ధికి నిధులు తేకుండా ఎటువంటి బ్రిడ్జిలు శాంక్షన్ చేయకుండా గాలికి వదిలేసినటువంటి మీరు ఏదైతే మీరు ప్రశ్నిస్తున్నరో, అలాంటి ప్రతి ఒక్క బ్రిడ్జిలు మరియు సిసి రోడ్ల నిర్మాణాలకు మంత్రి పొన్నం ప్రభాకర్ నిధులు కేటాయించడం జరిగిందని అన్నారు. ఈ వాస్తవాలు ప్రజలకు తెలియవద్దనే ఉద్దేశంతో ఏదో ఒక సాకుతో, మంత్రి హోదాలో అభివృద్ధయే లక్ష్యంగా ముందుకు పోతున్నటువంటి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను విమర్శించే అర్హత మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ కు లేదని అన్నారు. హుస్నాబాద్ అభివృద్ధి అంటే ఏంటో మరి కొద్ది రోజుల్లో ఎల్కతుర్తి ముఖచిత్రం కి ముఖ ద్వారంతో చూపించబోతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 2 నుంచి స్కందలీలా వైభవ ప్రవచనాలు

సికింద్రాబాద్, అక్టోబర్ 29 (ప్రజామంటలు) :



శ్రీ కంచి కామకోటి పీఠం ఆధ్వర్యంలోని, స్కందగిరి శ్రీ సుబ్రహ్మణ్య స్వామి సనాతన ధర్మ ట్రస్ట్ , సికింద్రాబాద్ పద్మారావు నగర్ లోని శ్రీ సుబ్రహ్మణ్య స్వామి దేవాలయంలో నవంబర్ 2 నుంచి 7 వరకు శ్రీస్కందలీలా వైభవంపై ఆధ్యాత్మిక ప్రవచనాలు నిర్వహించనున్నారు. ప్రతి రోజూ సాయంత్రం 6.30 గంటల నుంచి 8.30 గంటల వరకు ప్రవచన రత్నాకర ఆచార్య మల్లాప్రగడ శ్రీ మన్నారాయణ మూర్తి చే ప్రవచన లహరి కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. నవంబర్ 8 న శ్రీసుబ్రహ్మణ్య కల్యాణోత్సవం జరగనుంది. భక్తజనులు ఈ విశేషమైన కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆలయ నిర్వాహకులు కోరారు.

## ఆయుర్వేద వైద్య రంగంలో ధన్వంతరి చేసిన సేవలు మరువలేనివి

**నాయి బ్రాహ్మణ సేవా సంఘం మండల అధ్యక్షుడు పసునూరి ఆంజనేయులు**

ఇబ్రహీంపట్నం అక్టోబర్ 29 (ప్రజా మంటలు) :
ఆయుర్వేద వైద్యరంగంలో ధన్వంతరి చేసిన సేవలు మరువలేనివని నాయి బ్రాహ్మణ సేవా సంఘం మండల అధ్యక్షుడు పసునూరి ఆంజనేయులు కొనియాడారు. జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని నాయి బ్రాహ్మణ సేవా సంఘ భవనంలో మండల నాయి బ్రాహ్మణుల తో కలిసి ఆయన ధన్వంతరి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ధన్వంతరి చిత్రపటానికి ఆ సంఘం మండలాధ్యక్షుడు ఆంజనేయులు, మండల నాయి బ్రాహ్మణులు పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఈ మేరకు మండల అధ్యక్షుడు పసునూరి ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి సమ్మెట రాజేష్ లు మాట్లాడుతూ మొదటి ఆయుర్వేద వైద్యుడు ధన్వంతరి అని వ్యాధుల నివారణకు ఎంతగానో కృషి చేశారని పేర్కొంటూ ప్రపంచానికి ఆయుర్వేద వైద్యాన్ని పరిచయం చేసిన మహనీయుడు ధన్వంతరి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సమ్మెట రాజేష్, మండల ఉపాధ్యక్షుడు రాచకొండ రవి, కార్యవర్గ సభ్యులు సమ్మెట శ్రీనివాస్, ఆషాడపు శోభన్, చింతకుంట భూమన్న, సమ్మెట సంజీవ్, పసునూరి సతీష్, రవి, చింతకుంట రాజ గంగారం, సమ్మెట లక్ష్మీనారాయణ, మండల నాయి బ్రాహ్మణులు పాల్గొన్నారు.

## పవర్ గ్రిడ్ ఆధ్వర్యంలో వాక్ థాన్ విజిలెన్స్ అవేర్నేస్ వారోత్సవాలు ప్రారంభం

సికింద్రాబాద్, అక్టోబర్ 29 (ప్రజామంటలు) :
విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను మంగళవారం కవాడిగూడ లోని పవర్ గ్రిడ్ ప్రధాన కార్యాయంలో చీఫ్ జనరల్ మేనేజర్ అఖిలేష్ పాఠక్ ప్రారంభించారు. పవర్ గ్రిడ్ ఉద్యోగులందరితో ఆయన సమగ్ర ప్రతిజ్ఞ చేయించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఉమ్మడి ఏపీ మాజీ చీఫ్ సెక్రటరీ మోహన్ కందా ఎథిక్స్పై తన ఆలోచనాలను, అవినీతిపై పోరాటం గురించి తన ప్రసంగంలో వివరించారు. ఈసందర్భంగా పవర్ గ్రిడ్ అధికారులు, ఉద్యోగులు సమిష్టిగా వాక్ థాన్ నిర్వహించారు. అవినీతి నిర్మూలనపై అవగాహన కల్పించేందుకు పవర్ గ్రిడ్ అనేక కార్యక్రమాలను నిర్వహిస్తుందని అఖిలేష్ పాఠక్ పేర్కొన్నారు. కల్చర్ ఆప్ ఇంటిగ్రిటీ ఫర్ నేషన్ ప్రాస్పరిటీ అనే థీమ్పై ఈనెల 28 నుంచి నవరంబర్ 3 వరకు విజిలెన్స్ వారోత్సవాలను నిర్వహిస్తున్నారు.






## నాయి బ్రాహ్మణుల కుల దైవం ధన్వంతరి జయంతి వేడుకలు

వీణవంక అక్టోబర్ 29 (ప్రజా మంటలు) :
చల్లూరు నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ధన్వంతరి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. జెండా ఆవిష్కరణ కార్యక్రమం అనంతరం చల్లూరు ఆర్.ఎం.పి డాక్టర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ముత్యాల సతీష్ మండల అధ్యక్షులు నారాయణ దాస్ కార్తీక్ మండల ఉపాధ్యక్షులు ముత్యాల రవీందర్ ప్రధాన కార్యదర్శి తూముల శ్రావణ్ కుమార్ మరియు చల్లూరు గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి నారాయణదాసు అనిల్ ముత్యాల సంపత్ చల్లూరు గ్రామ గౌరవ అధ్యక్షులు నారాయణ శంకర్ కొత్తగట్టు కుమార్ సతీష్ హరీష్ శంకర్ సతీష్ ఆర్ఎంపీ డాక్టర్స్ చిన్న మాధవుని నరసింహారాజు గంజి రాజేందర్ దాసరి శ్రీనివాస్ డాక్టర్ రమేష్ మరియు కుల సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయుడిపై పోక్సో కేసు నమోదు...!

జమ్మికుంట అక్టోబర్ 29 (ప్రజామంటలు) :



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో కొత్తపల్లి 20వ వార్డుకు చెందిన నామని సత్యనారాయణ అను 53 సంవత్సరాల ప్రభుత్వ ఉపాధ్యాయుడు తన ఇంటి పరిసర ప్రాంతంలో ఆడుకుంటున్న సుమారు పది సంవత్సరాల మైనర్ బాలికను ఇంటికి పిలిచి జామకాయలు ఇస్తానని చెప్పి మభ్యపెట్టి, అసభ్యంగా ప్రవర్తించడాని పోలీసులు తెలిపారు. ఇంటి లోపలికి వచ్చిన బాలికను ఇంట్లో ఎవరు లేని సమయంలో అసభ్యకరంగా ప్రవర్తించడంతో బాలిక గట్టిగా కేకలు వేసింది, బాలిక కేకలు వేయడంతో విడిచిపెట్టిన ఉపాధ్యాయుడు విషయం ఎవరికైనా చెప్తే చంపేస్తానని బెదిరించడంతో బాలిక భయపడుతూ ఇంటికెళ్ళిందని, కూలి పనికి వెళ్లిన బాలిక తల్లి సాయంత్రం 6 గంటలకు బాలిక తల్లి ఇంటికి రావడంతో వణుకుతూ బాలిక విషయం తల్లికి చెప్పిందని తెలిపారు. విషయం తెలిసిన బాలిక తల్లిదండ్రులు వెంటనే స్థానిక జమ్మికుంట పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, పట్టణ సిఐ వరగంటి రవి, నామని సత్యనారాయణ ను విచారణ చేసి లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం,ఫోక్స్ చట్టం కింద కేసు నమోదు చేసి మంగళవారం రోజున రిమాండ్ కు తరలించినట్లు పట్టణ సీఐ వరగంటి రవి తెలిపారు.

## సమయానికి వైద్యం అందక బాలుడు మృతి...!

జమ్మికుంట అక్టోబర్ 29 (ప్రజా మంటలు) :



జమ్మికుంట మండలం బిజిగిరి షరీఫ్ గ్రామానికి చెందిన నరేష్ –నేహా దంపతుల 11 నెలల బాబు రియాన్స్ కు తీవ్రంగా జ్వరం రాగా సోమవారం రోజున జమ్మికుంట పట్టణంలోని వాత్సల్య పిల్లల హాస్పిటల్ కు తీసుకువచ్చి వైద్య పరీక్షలు చేసిన అనంతరం, మెరుగైన వైద్యం కోసం బాబు తల్లిదండ్రులు హనుమకొండలోని ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకువెళ్లే క్రమంలో రియాన్స్ కు తీవ్ర జ్వరంతోపాటు ఫీట్స్ రావడంతో మార్గమధ్యంలోనే మరణించాడు, తీవ్ర కలత చెందిన బాలుని తల్లిదండ్రులు చేసేదేమీ లేక తిరుగు ప్రయాణం ఇంటికి వెళ్లి మంగళవారం ఉదయం మొదట చికిత్స జరిపిన జమ్మికుంట లోని ప్రైవేటు హాస్పిటల్ వైద్యుల నిర్లక్ష్యం వల్లనే తమ బాబు మరణించాడు అనే అభియోగంతో జమ్మికుంట పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. విచారణ జరిపిన జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి మాట్లాడుతూ ఇందులో ప్రైవేటు హాస్పిటల్ డాక్టర్ల నిర్లక్ష్యం ఏమి లేదని బాబుకు అతి జ్వరంతోపాటు ఫీట్స్ రావడం వలన సాధారణంగా మరణం సంభవించిందని, తల్లిదండ్రులు నిర్ధారించుకొని కేసును వాపస్ తీసుకున్నారని పట్టణ సీఐ వరగంటి రవి, తెలిపారు.

## ఎమ్మెల్యేను కలిసిన 25 వార్డు ఎస్ ఆర్ ఆర్ కాలనీ నూతన కార్యవర్గం

జగిత్యాల అక్టోబర్ 29 (ప్రజా మంటలు) :
పట్టణములోని 25వ వార్డు తులసి నగర్ లోని ఎస్ ఆర్ ఆర్ కాలనీ నూతన పాలకవర్గ సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఎస్ ఆర్ ఆర్ కాలనీలో పలు సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి నిదులు మంజూరు చేయాలని కార్యవర్గ సభ్యులు కోరగా, సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే నిధుల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ ఆర్ కాలనీ అధ్యక్షులు బొల్లంపల్లి సంపత్ కుమార్, ఉపాధ్యక్షులు కొత్తకొండ భూమ గౌడ్ ,ప్రధాన కార్యదర్శి గాజోజు సంతోష్, కార్యదర్శి చెట్ పల్లి గణేష్, కార్యవర్గ సభ్యులు కట్కం తుకారం, మోటూరి సంపత్, పునుగోటి సాయి చరణ్ రావు,నాయకులు ఆరుముల్ల పవన్, దుమాల రాజ్ కుమార్ ,పాలకవర్గ సభ్యులు,తదితరులు, పాల్గొన్నారు.



## శ్రీవారిని దర్శించుకున్న ఏపీ, తెలంగాణ మంత్రులు

అమరావతి, (ప్రజా మంటలు):



తిరుమల, అక్టోబర్ 29: కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవారి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తుంటారు. శ్రీవారి దర్శనం కోసం గంటల తరబడి క్యూలైన్లలో వేచి ఉంచి ఆ శ్రీనివాసుడిని దర్శించుకుంటారు భక్తులు. వారాంతాలు, సెలవుల్లో శ్రీవారిని దర్శించుకునే వారి సంఖ్య మరింత పెరుగుతుంది. అలాగే శ్రీవారిని దర్శించుకుని భక్తులు తమ మొక్కులు చెల్లించుకుంటారు. ఇదిలా ఉండగా మంగళవారం తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన మంత్రులు శ్రీవారి సేవలో తరించారు. మంత్రులకు స్వాగతం పలికిన ఆలయ అధికారులు.. దర్శనానంతరం శ్రీవారి లడ్డూ ప్రసాదాలను వారికి అందజేశారు. అలాగే నిర్మాత నాగ వంశీ కూడా తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు.

## కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి ఆలయ ప్రధాన అర్చకుడు సస్పెండ్



అమరావతి, (ప్రజా మంటలు):

ప్రముఖ పుణ్యక్షేత్రమైన స్వయంభు కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి ఆలయ ప్రధాన అర్చకుడు సోమశేఖర్ గురుకుల్‌ను సస్పెండ్ చేసినట్లు సోమవారం సాయంత్రం ఈవో గురుప్రసాద్ తెలిపారు. తన పదోన్నతి కోసం తప్పుడు ధ్రువీకరణ పత్రాలను ఆలయానికి సమర్పించారంటూ సోమశేఖర్ గురుకుల్‌పై లాయర్ రవికుమార్ ఆరునెలల క్రితం దేవదాయ శాఖ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో అప్పటి ఈవో వెంకటేశుకు తప్పుడు ధ్రువపత్రాల విషయాన్ని పరిశీలించి నివేదికను అందించాలని దేవదాయ శాఖ ఉన్నతాధికారులు ఆదేశించారు. దీంతో ఆలయంలో దేవదాయ శాఖ అధికారులు సోదాలు నిర్వహించగా ఆయన ఇచ్చిన ధ్రువీకరణ పత్రాలు తప్పుడు పత్రాలని తేలింది. అయితే సోమశేఖర్ గురుకుల్‌కు అప్పటి ఆలయ ధర్మకర్తల మండలి అండ ఉండడంతో ఈవో ఏం చేయలేకపోయారు. ఈ విషయంపై లాయర్ రవికుమార్ కోర్టులో దావా వేశారు. ఈ నేపథ్యంలో ఈవోగా వచ్చిన గురుప్రసాద్ దేవదాయ శాఖ ఉన్నతాధికారులకు నెల క్రితం ధ్రువీకరణ పత్రాలపై నివేదిక పంపించారు.దీంతో ఆలయ ప్రధాన అర్చకుడు సోమశేఖర్‌గురుకుల్‌ను ప్రభుత్వం సస్పెండ్ చేసింది. ఆలయ ఇన్‌చార్జి ప్రధాన అర్చకుడిగా ఎస్.ఎస్. గణేష్ గురుకుల్‌ను నియమిస్తూ దేవదాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

## జీషన్ సిద్ధిక్‌కి, బాలీవుడ్ నటుడు సల్మాన్ ఖాన్‌కు బెదిరింపు

### ఒకరిని అరెస్టు చేసిన పోలీసులు

ముంబాయి,(ప్రజా మంటలు):




మహారాష్ట్ర మాజీ మంత్రి బాబా సిద్ధిక్ హత్య తర్వాత ఆయన కుమారుడు, ఎన్సీపీ (అజిత్ పవార్) నేత జీషన్ సిద్ధిక్‌కి, బాలీవుడ్ నటుడు సల్మాన్ ఖాన్‌కు బెదిరింపు కాల్స్ వచ్చిన విషయం తెలిసిందే. చంపేస్తామంటూ సదరు గుర్తు తెలియని వ్యక్తులు బెదిరింపులకు పాల్పడ్డారు. ఈ బెదిరింపు కాల్స్ అక్టోబర్ 25వ తేదీన వచ్చినట్లు పోలీసులు నిర్ధారించారు. ఈ బెదిరింపులపై జీషన్ సిద్ధిక్ కార్యాలయ సిబ్బంది పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. బెదిరింపులకు పాల్పడింది నోయిడాకు చెందిన 20 ఏళ్ల వ్యక్తి మహ్మద్ తయ్యబ్‌గా గుర్తించారు. తాజాగా అతడిని అరెస్ట్ చేశారు.

**అక్టోబర్ 17న కూడా బెదిరింపులు..**

ప్రాణాలతో ఉండాలన్నా, బిష్ణోయ్ గ్యాంగ్‌తో ఉన్న వైరానికి ముగింపు పలకాలంటే రూ.5 కోట్లు ఇవ్వాలంటూ సల్మాన్ ఖాన్‌ను హెచ్చరించారు. ఈ మేరకు ముంబై ట్రాఫిక్ పోలీసుల వాట్సప్ నంబర్‌కు అక్టోబర్ 17 రాత్రి మెసేజ్ చేశారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు ఆ నంబర్ ఎవరిది, మెసేజ్ ఎక్కడి నుంచి వచ్చిందని కనుక్కొనే పనిలో పడ్డారు. ఈ కేసులో జంషెడ్‌పూర్‌కు 24 ఏళ్ల కూరగాయల అమ్మకందారుడు షేక్ హుస్సేన్ షేక్ మౌసిన్‌ను అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. జీషన్ సిద్ధిక్ అజిత్ పవార్‌కు చెందిన నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీలో ఇటీవలే చేరారు. కాంగ్రెస్ పార్టీ ఆగస్టులో జీషన్‌ను వెలివేసింది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ నేపథ్యంలో ఆ చర్య తీసుకున్నది. ఇక త్వరలో జరగబోయే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బాంద్రా ఈస్ట్ నుంచి జీషన్ ఎన్సీపీ టికెట్‌పై పోటీ చేయనున్నారు. 2019 ఎన్నికల్లో ఆ స్థానం నుంచి వరుణ్ సర్దేశాయ్‌పై పోటీ చేసి గెలిచారు. మహారాష్ట్ర మాజీ సీఎం ఉద్దవ్ థాక్రే మేనల్లుడు వరుణ్‌పై ఆయన విజయం సాధించారు.

## రేవంత్‌తో క్రీడకారులు వంశీ, హరికృష్ణల భేటీ

### ఇరువురిని అభినందించిన సిఎం రేవంత్



హైదరాబాద్ (ప్రజా మంటలు):

జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు మొడెం వంశీ కలిసారు. అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో భారత్ తరపున బంగారు పతకం సాధించిన భద్రాచలంకు చెందిన వంశీ తనకు వచ్చిన పతకాన్ని సిఎంకు చూపారు. ఇటీవల జరిగిన సౌత్ ఆఫ్రికా కామన్ వెల్త్ క్రీడల్లో పవర్ లిఫ్టింగ్ లో వంశీ గోల్డ్ మెడల్ సాధించాడు. ఈ సందర్భంగా వంశీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో శాట్స్ చైర్మన్ శివసేనా రెడ్డి, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, తదితరులు ఉన్నారు. ఇదిలావుంటే జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఇండియన్ చెస్ గ్రాండ్ మాస్టర్ పెంటాల హరికృష్ణ మర్యాదపూర్వకంగా కలిసారు. తనకు వచ్చిన మెడల్స్‌ను సిఎంకు చూపగా ఆయన అభినందించారు.



## మా పెళ్లికి వచ్చి ఆశీర్వదించండి

### సిఎం రేవంత్‌ను కలిసి శుభలేఖ అందించిన కిడాంబి

హైదరాబాద్ (ప్రజా మంటలు):

భారత బ్యాడ్మింటన్ ప్లేయర్ కిడాంబి శ్రీకాంత్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. జూబ్లీహిల్స్ లోని ఆయన నివాసానికి వెళ్లి సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన కిదాంబి శ్రీకాంత్.. తన వివాహానికి హాజరు కావాలని ఆహ్వానించారు. శ్రీకాంత్ కాబోయే భార్య శ్రావ్య వర్మ సైతం వెంట ఉన్నారు. తన వివాహానికి హాజరై ఆశీర్వదించాలని కిదాంబి శ్రీకాంత్, శ్రావ్య వర్మ జంట సీఎం రేవంత్ రెడ్డికి పెళ్ఇ పత్రిక అందించి ఆహ్వానించారు. తెలుగు తేజం కిదాంబి శ్రీకాంత్ గతంలో బ్యాడ్మింటన్ లో ప్రపంచ నెంబర్ వన్ ర్యాంకు సాధించాడు. అంతర్జాతీయంగా పలు టోర్నీల్లో విజేతగా నిలిచి సత్తా చాటాడు. 2018లో పద్మశ్రీ పురస్కారంతో భారత ప్రభుత్వం శ్రీకాంత్ ను సత్కరించింది. 2015లో అర్జున అవార్డు దక్కించుకున్నారు. బ్యాడ్మింటన్ స్టార్ కిదాంబి శ్రీకాంత్ త్వరలో పెళ్లిపీటలు ఎక్కబోతున్నాడు. ఆగస్టు నెలలో నిశ్చితార్థం జరిగింది. ఈ వేడుకలో ఇరువురి కుటుంబాలతో పాటు సన్నిహితులు హాజరయ్యారు.బ్యాడ్మింటన్ ప్లేయర్ కిదాంబి శ్రీకాంత్ సినీ పరిశ్రమకు చెందిన ఓ అమ్మాయిని వివాహం చేసుకోబోతున్నాడు. ఆమె మరెవరో కాదు డైరెక్టర్ రామ్ గోపాల్ వర్మ మేనకోడలు శ్రావ్య వర్మ. ఆమె ఫ్యాషన్ డిజైనర్‌గా చేస్తున్నారు. టాలీవుడ్‌లోనూ పలువురు నటీనటులకు కాస్ట్యూమ్ డిజైనర్ గా, నిర్మాతగానూ శ్రావ్య వర్మ వ్యవహరించారు. అక్కినేని నాగార్జున, విజయ్ దేవరకొండ, వైష్ణవ్ తేజ్ లాంటి స్టార్స్ సహా పలువురికి పర్సనల్ స్టైలిస్ట్ గా చేశారు. కీర్తి సురేష్ నటించిన గుడ్ లక్ సఖి సినిమాకు శ్రావ్య వర్మ నిర్మాతగా వ్యవహరించారు.

## ఎనుముల కాదు..ఎగవేతల రేవంత్ రెడ్డి

### ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలం

### దేవుళ్లపై ఒట్టేసి..మాట తప్పితే రాష్ట్రానికి అరిష్టం

### అన్ని వర్గాలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### వనపర్తి సభలో మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు



వనపర్తి,అక్టోబర్29 (ప్రజా మంటలు):



నాపై ఎన్ని కేసులు పెట్టినా.. ఇచ్చిన హామీలను అమలు చేసేదాకా ముఖ్యమంత్రిని ఎగవేతల రేవంత్‌రెడ్డి అని పిలుస్తానని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పష్టం చేశారు. కొత్త పథకాలు రాలేదని.. పథకాలు బంద్ పెడుతున్నడని విమర్శించారు. బతుకమ్మ చీరెలు లేవు.. కేసీఆర్ కిట్లు లేవు.. చెరువుల్లో చేప పిల్లలు లేవు.. బీఆర్ఎస్ ప్రశ్నిస్తుంది కనుక ఆ మాత్రం అయినా చేస్తున్నారన్నారు. వరంగల్ డిక్లరేషన్‌లో అనేక హామీలు ఇచ్చారని.. ఒక్కటైనా అమలు అవుతుందా? అని ప్రశ్నించారు. అయితే, దేవుడి మీద ఒట్లు అడిగితే తిట్లు అంటూ విమర్శలు గుప్పించారు. తిట్లతో పాటు కేసులు కూడా పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ అంటేనే పోరాటాల గడ్డ, చంద్రబాబు, వైఎస్ మీద పోరాటం చేసినోళ్లమని గుర్తు చేశారు. వనపర్తిలో నిర్వహించిన రైతాంగ, ప్రజా నిరసన సదస్సులో హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదివేల మంది స్వచ్ఛందంగా తరలిరావడం చూస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వం మీద రైతులు ఎంత ఆగ్రహంగా ఉన్నారనే దానికి నిదర్శనమన్నారు. డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తా అన్నడు చెయ్యలేదని.. పార్లమెంట్ ఎన్నికల్లో పంద్రాగస్టు వరకు చేస్తామని మాట తప్పారన్నారు. ఈయన చెబితే నమ్మరని దేవుళ్ల మీద ఒట్లు వేసిండని.. కురుమూర్తి, జోగులాంబ అమ్మవారు, లక్ష్మీనరసింహస్వామిపై ఒట్లు వేసి మాట తప్పారని హరీష్ రావు మండిపడ్డారు. రూ.45వేలకోట్లని.. రూ.29వేలకోట్లు అని.. రూ.17వేల కోట్లు చేసినట్లుగా ప్రచారం చేశారన్నారు. సగం మందికి సైతం రుణమాఫీ కాలేదన్నారు. కేసీఆర్ అందరికీ రైతుబంధు ఇస్తే నిబంధనలు పెట్టి రుణమాఫీ ఎగవేశారన్నారు. పాలకుడు దేవుళ్లపై ఒట్లుపెట్టి మాట తప్పితే రాష్ట్రానికి అరిష్టం అవుతుందని తాను దేవుడి దగ్గరకి వెళ్లానన్నారు. ప్రజల్ని కాపాడు.. పాపాత్ముడిని క్షమించమని వేడుకున్నానన్నారు. దానికి కూడా నా మీద కేసులు పెట్టారన్నారు. మోసం చేసినవు నీ పేరు ఏనుముల రేవంత్ రెడ్డి కాదు ఎగవేతల రేవంత్ రెడ్డి అన్నానన్నారు. పది నెలలు అయ్యింది మేనిఫెస్టోలో చెప్పినవి అమలు చేయలేదు అంటే బేగంబజార్ పోలీస్‌స్టేషన్‌లో కేసులు పెట్టారన్నారు. బిడ్డా రేవంత్ రెడ్డి నువ్వు నా మీద ఎన్ని కేసులు పెట్టినా.. నీ హామీలు అమలు చేసేదాకా నిన్ను ఎనుముల రేవంత్ రెడ్డి కాదు, ఎగవేతల రేవంత్ రెడ్డి అని పిలుస్తానని స్పష్టం చేశారు. రైతుబంధు, రుణమాఫీ, బీమా పేరిట రూ.1.50లక్షల కోట్లు కేసీఆర్ రైతులకు ఇచ్చిండు కానీ రేవంత్ రెడ్డి రుణమాఫీ అని చెప్పి పచ్చి మోసం చేసిండు. అన్ని పంటలకు బోనస్ అని చెప్పి, సన్నాలకు అని మాట తప్పాడు డెడ్‌లైన్, పేపర్ హెడ్‌లైన్ మారినయన్నారు.గతంలో వనపర్తిని వలసల వనపర్తి అనేవారని.. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక బుద్దారం బ్రాంచ్ కెనాల్, ఘనపురం తవ్వించామన్నారు. కేసీఆర్‌తో వలసల వనపర్తిని వరికోతల వనపర్తి అయ్యిందన్నారు. ఇంజినీరింగ్ కాలేజీ, మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజ్ తెచ్చారన్నారు. వనపర్తిని సరస్వతి నిలయం చేసింది నిరంజన్ రెడ్డేనన్నారు. జీవో29 తెచ్చి ఎస్సీ, ఎస్టీలకు ఉద్యోగాలు రాకుండా చేస్తున్నడు అన్యాయం అంటే పిల్లల ఈపులు పగల కొడుతున్నడని అన్నారు. ముఖ్యమంత్రిగా సమస్యలు పరిష్కరించడంలో ఫెయిల్ అయ్యారని.. పిల్లల ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బులు ఇవ్వడం లేదన్నారు. రైతులు ఎన్నో ఇబ్బందుల్లో ఉన్నారు. అన్ని వర్గాలు ఇబ్బందుల్లో ఉన్నారన్నారు. కరెంట్ బిల్లులు పెంచవద్దని కొట్లడితే పెంచలేదని అన్నారు. బీఆర్ఎస్ పోరాటం వల్లనే ఇది సాధ్యమైందన్నారు. అసెంబ్లీలో కాంగ్రెస్ మెడలు వంచి రైతుబంధు ఇప్పిస్తానన్నారు. మహిళలకి 2500 మహాలక్ష్మి, ఆటో డ్రైవర్లకు, వ్యవసాయ కూలీలకు చెప్పినట్లు హామీలు ఇవ్వాలన్నారు. అక్రమ కేసులకు భయపడేది లేదన్నారు. తెలంగాణ భవన్‌లో లీగల్ సెల్ ఏర్పాటు చేశామన్నారు. 480 మందికి స్టే తెచ్చామన్నారు. అక్రమ కేసులు పెడుతూ కొందరు పోలీసులు అతిగా వ్యవహరిస్తున్నారని.. వారి పేర్లు డైరీల్లో రాసిపెడుతున్నామని హరీష్‌రావు హెచ్చరిం చారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చేవరకు వదిలిపెట్టమని హెచ్చరించారు. ఢిల్లీకి మూటలు పంపేందుకు..లక్షా 50 వేల కోట్ల రూపాయలతో మూసీ సుందరీకరణకు డబ్బులిచ్చే సీఎం రేవంత్‌రెడ్డికు రైతులకు రైతుభరోసా ఇచ్చేందుకు నిధులు లేవా అని హరీష్‌రావు నిలదీశారు. పత్తి రైతులకు మద్దతు ధర లేక రైతులు అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో రేవంత్ ప్రభుత్వం మెడలు వంచుతామని హరీష్‌రావు వార్నింగ్ ఇచ్చారు. మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.25 వేల బాకీ పడిందని అన్నారు. పోరాటాలతోనే సమస్యల పరిష్కారం జరుగుతుందని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని హరీష్‌రావు పిలుపునిచ్చారు.

## పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పొన్నం

### కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు రాకుండా చూడాలి

### మంత్రి పొన్నం ప్రభాకర్

సిద్దిపేట,అక్టోబర్ 29 (ప్రజా మంటలు):



సన్న వడ్లకు ఈ సీజన్ నుంచే రూ. 500 బోనస్ ఇస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. పత్తి, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులను ఇబ్బందికి గురి చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అదనపు తూకం పేరిట రైతులను మోసం చేసే వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. నవంబర్, డిసెంబర్ లోపు రూ. 2లక్షల లోపు రైతుల అందరికి రుణమాఫీ జరుగుతుందన్నారు మంత్రి పొన్నం. రూ 2 లక్షల పైన ఉన్న రైతుల కోసం కూడా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందన్నారు. గత ప్రభుత్వం కంటే భిన్నంగా రైతుల ఇబ్బంది లేకుండా పత్తి, ధాన్యం కొనుగోలు చేస్తుందన్నారు పొన్నం. ꠰మారుతున్న కాలానికి అనుగుణంగా రైతులు ఆయిల్ ఫామ్ తోటల పెంపకంపై రైతులు దృష్టి పెట్టాలని సూచించారు. రైతుల కోసం సాంకేతిక పరమైన పని ముట్లు అందజేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు పొన్నం.

## మళ్లీ టిడిపి గూడికి బాబూమోహన్

### సభ్యత్వం తీసుకున్న ఫోటో విడుదల

హైదరాబాద్ (ప్రజా మంటలు):



తెలంగాణకు చెందిన సీనియర్ నేత, నటుడు బాబుమోహన్ కేఏపాల్ కు షాక్ ఇచ్చారు. టీడీపీ సభ్యత్వం తీసుకున్నట్లు సోషల్ మీడియాలో వెల్లడించారు. సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గంలో మెంబర్ షిప్ తీసుకున్న ఫోటోను ఆయన విడుదల చేశారు. పార్లమెంట్ ఎన్నికలకు ముందు బీజేపీని వీడి ప్రజాశాంతి పార్టీలో చేరిన ఆయన మళ్లీ కొన్ని రోజుల గడవక ముందే ప్రజాశాంతి పార్టీకి దూరంగా ఉన్నారు . 2024 ఆగస్టులో టీడీపీ అధినేత చంద్రబాబును బాబు మోహన్ కలిశారు. లేటెస్ట్ గా పార్టీ సభ్యత్వం తీసుకున్నట్లు ప్రకటించారు. బాబు మోహన్ 1999లో ఉమ్మడి మెదక్ జిల్లా ఆందోళ్ నియోజకవర్గం నుంచి టీడీపీ తరపున ఎమ్మెల్యేగా గెలిచారు. సాంఘిక సంక్షేమశాఖ మంత్రిగా పనిచేశారు. మళ్లీ 2004, 2014లో కాంగ్రెస్ అభ్యర్థి దామోదర రాజనర్సింహపై గెలిచారు. 2018లో బీఆర్ఎస్ నుంచి టికెట్ రాకపోవడంతో బీజేపీలో చేరి.. బీఆర్ఎస్ అభ్యర్థి క్రాంతికిరణ్ చేతిలో ఓడిపోయారు. 2023లో బీజేపీ నుంచి పోటీ చేసి దామోదర రాజనర్సింహ చేతిలో ఓడిపోయారు. లోక్ సభ ఎన్నికలకు ముందు 2024 ఫిబ్రవరి 7న బాబు మోహన్ బీజేపీకి రాజీనామా చేశారు. కిషన్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేసి పార్టీకి గుడ్ బై చెప్పారు. మార్చి 4న ప్రజాశాంతి పార్టీలో చేరారు. మళ్లీ లేటెస్ట్ గా టీడీపీ సభ్యత్వం తీసుకున్నారు.

## పాతబస్తీ బాణాసంచా పేలుడులో ఇద్దరు మృతి

హైదరాబాద్ (ప్రజా మంటలు):




నగరంలో వరుస అగ్ని ప్రమాదాలు భయాందోళనకు గురిచేస్తున్నాయి. గతరాత్రి పాత బస్తీ లో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. టపాసులు నిల్వ ఉంచిన ఇంట్లో మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఇద్దరు మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన సంఘటన ప్రదేశానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ఘటనలో పలువురు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రికి తరలించారు. ఉషారాణి, మోహన్ లాల్ దంపతులు గత కొంత కాలంగా బాణాసంచా దుకాణం నిర్వహిస్తున్నారు. దీపావళి సందర్భంగా ముందుగానే టాపాసులు తీసుకువచ్చి ఇంట్లో నిలువ ఉంచు కున్నారు. రాత్రి ఇంట్లో వంట చేస్తుండగా నిప్పురవ్వలు ఎగిరి టపాసుల్లో పడడంతో మంటలు అంటుకున్నట్లు సమాచారం. ఒక్కసారిగా మంటలు పెరిగి ఇంట్లో ఉన్న బాణా సంచా మొత్తం పేలిపోయింది. ఈ పేలుడు దాటికి ఉషారాణి, మోహన్ లాల్ దంపతులు వారి కుమార్తె తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స పొందుతూ దంపతులు మరణించారు. వారి కుమార్తె చికిత్స పొందుతోంది. బాణా సంచా ఇంట్లో నిలువ ఉంచవద్దని పోలీసులు చెబుతూనే ఉన్నారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాగా దీపావళి టపాసులు విక్రయించే సమయంలో నిబంధనలు పాటించని దుకాణాదారులపై చట్టపరమైన చర్యలు తప్పవని అగ్నిమాపక శాఖ డీజీ వై. నాగిరెడ్డి హెచ్చరించారు. ఆదివారం హైదరాబాద్‌లో బాణసంచా దుకాణంలో అగ్నిప్రమాదం జరిగిన పరాస్ బాణసంచా దుకాణంకు ఇచ్చిన అనుమతుల్ని రద్దు చేశామని తెలిపారు. టపాసులు విక్రయించే దుకాణాల్లో ఎక్కడైనా నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలిత్గే ÷ర్ సర్వీసెస్ యాక్ట్ 1999 ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సంవత్సరం దీపావళి సందర్భంగా టపాసుల విక్రయానికి అనుమతి కోరుతూ 6953 దరఖాస్తులు వచ్చాయని, అన్ని అంశాలను పరిశీలించి 6104 దుకాణాలకు అనుమతులు మంజూరు చేశామని తెలిపారు.

## భారీగా డిప్యూటీ కలెక్టర్లను బదిలీ

అమరావతి, అక్టోబర్ 29 (ప్రజా మంటలు):
ఏపీలో భారీగా డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేశారు. 32 మందిని బదిలీచేస్తూ సీఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఏడుగురు డిప్యూటీ కలెక్టర్లను ఏపీ సీఆర్‌డీఏలోకి పోస్టింగ్ ఇచ్చారు. ప్రొటోకాల్ డైరెక్టర్‌గా టి.మోహన్‌రావును నియమించారు. ఏపీఐఐసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పి.రచనకు పోస్టింగ్ ఇచ్చారు. శ్రీకాళహస్తి దేవాలయం ఈవోగా బాపిరెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. ఏపీ శిల్పారామం సొసైటీ సీఈవోగా వి.స్వామినాయుడిని నియమించారు. సీసీఎల్ఏ సహాయ కార్యదర్శిగా డి.లక్ష్మారెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.

## దీపావళి వేడుకలకు ముస్తాబతుతున్న అయోధ్య
### ప్రపంచ రికార్డు నెలకొల్పేందుకు ఏర్పాట్లు



లక్నో, అక్టోబర్ 29 (ప్రజా మంటలు):
దీపావళి వేడుకలకు ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య నగరం ముస్తాబవుతోంది. ఒకేసారి లక్షలాది దీపాలు వెలిగించి ప్రపంచ రికార్డు సృష్టించేందుకు సిద్ధమైంది. ఏటా దీపావళి పర్వదినానికి ముందు రోజు అయోధ్యలోని సరయూ నదీ తీరంలో 'దీపోత్సవ్' కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటారు. ఇందులో భాగంగానే గతేడాది ఏకంగా 25 లక్షల దీపాలు ఒకేసారి వెలిగించి గిన్నిస్ వరల్డ్ రికార్డు సృష్టించింది. అయితే ఈ ఏడాది 28 లక్షల దీపాలతో కొత్త ప్రపంచ రికార్డు నెలకొల్పాలని యూపీ ప్రభుత్వం భావిస్తోంది. ఇందులో భాగంగానే అక్టోబర్ 30న జరిగే దీపోత్సవ్ వేడుకలకు అయోధ్యా నగరి ముస్తాబవుతోంది. సరయూ నదీ తీరంలో దీపోత్సవానికి ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. మొత్తం 51 ఘాట్‌లలో ఒకేసారి 28 లక్షల దీపాలు వెలిగించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. 30 వేల మంది వాలంటీర్లు ఈ దీపోత్సవం కార్యక్రమంలో భాగం కానున్నారు. ఇక రామ మందిరం నిర్మాణం తర్వాత తొలి సారి జరుగుతున్న దీపావళి పండుగ కావడంతో ఈ దీపోత్సవాన్ని మరింత అద్భుతంగా నిర్వహించాలని యూపీ సర్కార్ భావిస్తోంది. ఇందులో భాగంగానే రామ మందిర సముదాయాన్ని పూలు, విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరిస్తున్నారు.

బుధవారం సాయంత్రం 6:30 గంటలకు యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్.. సరయూ హారతి ఇస్తారు. అనంతరం నది ఒడ్డున దీపోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమానికి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ ప్రతినిధులు హాజరుకానున్నారు. ఈ కార్యక్రమాన్ని మొత్తం డ్రోన్ కెమెరాలతో చిత్రీకరిస్తూ దీపాలను లెక్కించనున్నారు. ఈ దీపోత్సవానికి అన్ని శాఖల మంత్రులు, ప్రభుత్వ అధికారులు హాజరుకానున్నారు. కార్యక్రమం అనంతరం లేజర్ షో ఏర్పాటు చేశారు.

## విల్లా కోంటే రూ.4 కోట్ల కారు ఫ్రీ



న్యూఢిల్లీ, అక్టోబర్ 29 (ప్రజా మంటలు):
నోయిడాకు చెందిన ఓ ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ బంపర్ ఆఫర్ ప్రకటించింది. తమ లగ్జరీ విల్లాలను కొనుగోలు చేసిన వారికి ఇటలీకి చెందిన సూపర్ లగ్జరీ కార్ల తయారీ సంస్థ ఆటోమోబిలి లాంబోర్గిని కారును కాంప్లిమెంటరీ కింద అందజేయనున్నట్లు తెలిపింది. నోయిడాలోని ప్రముఖ రియల్ ఎస్టేట్ డెవలపర్ అయిన జేపీ గ్రీన్స్.. గ్రేటర్ నోయిడాలో 3 బిహెచ్, 4 బిహెచ్, 5 బిహెచ్, 6 బిహెచ్ సహా పలు విల్లాలను నిర్మించింది. వీటి ధరలు రూ.51 లక్షల నుంచి రూ.30 కోట్ల వరకూ నిర్ణయించింది. కొనుగోలు దారులను ఆకర్షించేందుకు ఆఫర్‌ను కూడా ప్రకటించారు. ఈ మేరకు రియల్టర్ గౌరవ్ గుప్తా తమ సంస్థ నిర్మించిన అల్ట్రా ప్రీమియం విల్లాలను కొనుగోలు చేసే వారికి సోషల్ మీడియా వేదికగా బంపర్ ఆఫర్‌ను ప్రకటించారు. రూ.26 కోట్ల కంటే ఎక్కువ ధర కలిగిన విల్లాను కొంటే రూ.4 కోట్ల కంటే ఎక్కువ విలువైన కాంప్లిమెంటరీ లాంబోర్గినీ ఉరస్ ఇవ్వనున్నట్లు తెలిపారు.

## ఏపీ ప్రభుత్వంపై జాతీయ మానవహక్కుల సంఘానికి ఫిర్యాదు

అమరావతి, అక్టోబర్ 29 (ప్రజా మంటలు):
అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో మహిళలు, యువతి, చిన్నారులపై జరుగుతున్న అఘాయిత్యాలపై వైసీపీ మహిళా నాయకులు జాతీయ మానవహక్కుల సంఘానికి ఫిర్యాదు చేశారు. ఈ అఘాయిత్యాలను అరికట్టడంలో చంద్రబాబు ప్రభుత్వం ఘోరంగా విఫలమైందంటూ ఆరోపించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 77 మంది మహిళలపై లైంగికదాడులు, హత్యలు జరిగాయని పేర్కొన్నారు. చిన్నారులపై లైంగికదాడులు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో మహిళల రక్షణ కోసం తీసుకొచ్చిన దిశాయాప్‌ను నిర్వీర్యం చేశారని ఫిర్యాదు లేఖలో పేర్కొన్నారు. జాతీయ మహిళా కమిషన్ జోక్యం చేసుకోవాలని కమిషన్ యాక్టింగ్ చైర్‌పర్సన్ విజయభారతిని కోరారు. ఆమెను కలిసిన వారిలో వైసీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరదు కళ్యాణి, ఎంపీ డాక్టర్ తనుజారాణి, మాజీ పార్లమెంటు సభ్యులు చింత అనురాధ, మాధవి తదితరులున్నారు.

## ఏపీని నేరాంధ్రప్రదేశ్‌గా మారుస్తున్నారు
### వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి

అమరావతి, అక్టోబర్ 29 (ప్రజా మంటలు):



ఏపీ సీఎం చంద్రబాబు నాయుడిపై వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి మండిపడ్డారు. రాష్ట్రంలో చంద్రబాబు విధ్వంసకర, రాక్షస పాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు. ఈ మేరకు ట్విట్టర్(ఎక్స్) వేదికగా చంద్రబాబు పాలనపై విమర్శలు గుప్పించారు. గత ఐదేళ్ల పాలనలో జగన్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్ర స్థానంలో నిలబెట్టారని విజయసాయిరెడ్డి తెలిపారు. ముఖ్యంగా రాష్ట్రాన్ని హరిత ఆంధ్రప్రదేశ్‌గా, ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా, విద్యా ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దారని చెప్పారు. కానీ ఇప్పుడు టీడీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని నేరాంధ్రప్రదేశ్, మద్యాంధ్రప్రదేశ్, అనారోగ్యాంధ్రప్రదేశ్‌గా మార్చేస్తున్నారని మండిపడ్డారు. "చంద్రబాబు సంపద సృష్టి" లో భాగంగా గ్రామాల్లో మద్యం దుకాణాల కోసం జనాభా ప్రాతిపదికన ధర నిర్ణయం చేస్తున్నారని విజయసాయిరెడ్డి అన్నారు. అధిక మొత్తం వెచ్చించి మద్యం దుకాణాలను దక్కించుకున్న టీడీపీ సిండికేట్ వ్యాపారులు గ్రామాలలో బెల్ట్ షాపులు లైసెన్స్ ఇచ్చేస్తున్నారని అన్నారు. బెల్ట్ షాపుల కోసం జనాభా.. మద్యం విక్రయాల.. స్థాయిని బట్టి రెండు లక్షల వరకు డిమాండ్ చేస్తున్నారని వ్యాఖ్యానించారు. ఇందులో స్థానిక టీడీపీ నాయకులే మొత్తం ప్రక్రియలో చక్రం తిప్పుతున్నారని అన్నారు. ఎక్సైజ్ అధికారులు అటువైపు చూడకుండా.. దరిదాపుల్లో మరో బెల్ట్ షాపు ఏర్పడకుండా. సిండికేట్ వ్యాపారులే అన్నీ చూసుకుంటున్నారని అన్నారు. అందుకే ఈ టీడీపీ ప్రభుత్వాన్ని దొంగ ప్రభుత్వం.. దోపిడీ ప్రభుత్వం అని మండిపడ్డారు.

## విజయవాడలో ఈవెంట్ డ్యాన్సర్ అనుమానాస్పద మృతి

అమరావతి, అక్టోబర్ 29 (ప్రజా మంటలు):



విజయవాడలో ఓ ఈవెంట్ డ్యాన్సర్ అనుమానాస్పదంగా మృతి చెందడం నగరంలో కలకలం రేపుతుంది. కాకినాడకు చెందిన బంటుపల్లి వెంకటలక్ష్మి(25) హైదరాబాద్‌లో ఈవెంట్ డ్యాన్సర్‌గా హైదరాబాద్‌లో పనిచేస్తుంది. ఈనెల 28న విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని ఆమె స్నేహితురాలు జ్యోతి ఇంటికి వెళ్లింది. అక్కడ ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుందని స్నేహితురాలు జ్యోతి పోలీసులకు సమాచారం అందించింది. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఆమె ఒంటిపై గాయాలు ఉండడంతో హత్యగా భావిస్తున్నారు. కుటుంబ సభ్యులకు సమాచారం అందించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఆమె ఆత్మహత్య చేసుకుందా? లేదా ఎవరైనా హత్య చేశారా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## విమానాల బాంబు బెదిరింపు వెనుక మహారాష్ట్ర వ్యక్తి


అమరావతి, అక్టోబర్ 29 (ప్రజా మంటలు):



పలు ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానాలకు ఇటీవల కాలంలో బాంబు బెదిరింపులు భారీగా పెరిగిన విషయం తెలిసిందే. గత 13 రోజుల్లో దాదాపు 300పైగా బెదిరింపులు వచ్చాయి. ఈ బెదిరింపులు వెనుక ఎవరున్నారు? అనే ప్రశ్నలు అందరి మదిలో ఎదురయ్యాయి. ఈ క్రమంలో కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్న నాగ్‌పూర్ పోలీసులు పురోగతి సాధించారు. మహారాష్ట్రలోని గోందియాకు చెందిన 35 సంవత్సరాల వ్యక్తికి గుర్తించారు. ఫేక్ బాంబు బెదిరింపుల వెనుక సదరు వ్యక్తి హస్తం ఉన్నట్లు సమాచారం. నాగ్‌పూర్ సిటీ పోలీస్ స్పెషల్ బ్యాంక్ ఆ వ్యక్తిని జగదీశ్ ఉకేయిగా గుర్తించినట్లు ఓ పోలీస్ అధికారి తెలిపారు. సదరు వ్యక్తి 2021లో ఓ కేసులో అరెస్టయ్యాడు. ఒకే ఉగ్రవాదంపై ఒక పుస్తకాన్ని రాశాడు. ప్రస్తుతం పరారీలో ఉన్నాడని.. డీసీపీ శ్వేతా ఖేద్కర్ నేతృత్వంలోని దర్యాప్తులో వెల్లడైందని తెలుస్తున్నది. ప్రధానమంత్రి కార్యాలయం, రైల్వేమంత్రి, మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్, ఎయిర్‌లైన్ కార్యాలయాలు, డీజీపీ, రైల్వే ప్రొటక్షన్ ఫోర్స్, వివిధ ప్రభుత్వ సంస్థలకు ఈ-మెయిల్ ద్వారా బెదిరింపు మెయిల్స్ ఉకెయి పంపినట్లు పేర్కొన్నారు. ఇక మహారాష్ట్ర డిప్యూటీ సీఎం ఫడ్నవీస్‌కు సైతం బెదిరింపులు రావడంతో ఆయన భద్రతను పోలీసులు కట్టుదిట్టం చేశారు. అయితే, సదరు వ్యక్తి తనకు తెలిసిన రహస్య ఉగ్రవాద కోడ్‌లో మాట్లాడేందు.. ప్రధాని మోదీతో చర్చించేందుకు అవకాశం ఇవ్వాలని ఆ బెదిరింపుల్లో జగదీశ్ పేర్కొన్నట్లుగా అధికారులు పేర్కొన్నారు. ప్రస్తుతం అతడు పరారీలో ఉన్నాడని.. పట్టుకునేందుకు గాలింపు చర్యలు చేపట్టామని.. త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు. ఉకెయిని పట్టుకునేందుకు ప్రస్తుతం సిట్‌ను ఏర్పాటు చేశారు. ఇదిలా ఉండగా.. గత 13 రోజుల్లో 300 భారతీయ విమానాలకు బాంబు బెదిరింపులు వచ్చాయి. ఇందులో ఎక్కువగా సోషల్ మీడియా ద్వారా మాత్రమే బెదిరింపులు వచ్చాయని దర్యాప్తు సంస్థలు పేర్కొన్నాయి. సామాజిక మాధ్యమాల ద్వారానే ఎక్కువగా బెదిరింపులకు పాల్పడుతున్నట్లు పలు ప్రభుత్వ సంస్థలు పేర్కొన్నాయి. ఈ నెల 22న ఒకే రోజు ఇండిగో, ఎయిర్ ఇండియాకు చెందిన 13 విమానాలు సహా దాదాపు 50 విమానాలకు బాంబు బెదిరింపులు వచ్చినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి.

## మైనర్ బాలికపై సామూహక అత్యాచారం

సిద్దిపేట,అక్టోబర్ 29 (ప్రజా మంటలు):



సిద్దిపేట జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. హుస్నాబాద్ పట్టణంలో ఇంటి ముందు ఆడుకుంటున్న మైనర్ బాలికపై ముగ్గురు యువకులు సామూహిక అత్యాచారం చేశారు. రెండు రోజుల క్రితం జరిగిన ఈ ఘటన గురించి బాలిక సోమవారం రాత్రి తన తల్లికి వివరించింది. పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసినట్లు సీఐ శ్రీను తెలిపారు. అత్యాచారం చేసిన ముగ్గురు యువకులు.. బాలిక ఉంటున్న కాలనీకి చెందినవారుగా గుర్తించినట్లు చెప్పారు. బాలికను వైద్య పరీక్షలకు పంపినట్లు సీఐ తెలిపారు.



## డ్రగ్స్ విక్రయిస్తూ.. పట్టబడ్డ బిటెక్ విద్యార్థి
### పక్కా సమాచారంతో పోలీసుల పట్టివేత

హైదరాబాద్, (ప్రజా మంటలు):
భాగ్యనగరాన్ని డ్రగ్స్ మహమ్మారి వీడటం లేదు. నిత్యం ఎక్కడో ఒక చోట డ్రగ్స్ పట్టుబడుతూనే ఉంది. ఎక్కువ మొత్తంలో డబ్బులు సంపాదించాలనే దురాలోచనతో యువత చెడు మార్గాలను ఎంచుకుంటోంది. చివరకు పోలీసులకు చిక్కి కటకటాలపాలైన పరిస్థితి ఏర్పడుతుంది. ఉన్నత చదువులు చదువుకుని, మంచి ఉద్యోగం సంపాదించి స్థిరపడాల్సిన కొంతమంది యువత చెడుమార్గాలను ఎంచుకుని జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు. ఇటీవలే హైదరాబాద్‌లో భారీ డ్రగ్స్ పట్టుబడి మూడు రోజులు కూడా గడువకముందే మరోసారి డ్రగ్స్ పట్టుబడింది. పక్కా సమాచారంతో థియేటర్ వద్ద డ్రగ్స్‌ను పోలీసులు పట్టుకున్నారు. అయితే డ్రగ్స్‌ను విక్రయిస్తూ బీటెక్ విద్యార్థి పట్టుడ్డారు.. వనస్థలిపురంలో సుష్మ థియేటర్ వద్ద డ్రగ్స్ విక్రయిస్తున్నట్లు పోలీసులకు సమాచారం వెళ్లింది. పక్కా సమాచారంతో థియేటర్‌కు వద్దకు వెళ్లిన హయత్‌నగర్ ఎక్సైజ్ పోలీసులు.. తనిఖీ చేయగా డ్రగ్స్ విక్రయిస్తూ బీటెక్ విద్యార్థి జాన్ పట్టుబడ్డాడు. అనుమానాస్పదంగా సంచరిస్తున్న జాన్ నుంచి 7 గ్రాముల ఎండీఎమ్ఏ డ్రగ్స్‌ను గుర్తించిన పోలీసులు దాన్ని స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్‌తో పాటు విద్యార్థి సెల్‌ఫోన్‌ను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గ్రాము డ్రగ్‌ను రూ. 2500కు తీసుకొచ్చి రూ.5000 చొప్పున అమ్మకాలు చేస్తున్నాడని పోలీసుల విచారణలో వెల్లడైంది. నిందితుడు నెల్లూరు జిల్లా వాసిగా గుర్తించారు. విద్యార్థి ప్రస్తుతం పోలీసుల అదుపులో ఉన్నాడు. కాగా.. ఇటీవల హైదరాబాద్‌లో పెద్ద మొత్తంలో డ్రగ్స్ పట్టుబడిన విషయం తెలిసిందే. లోకల్ పోలీసులతో కలిసి హెచ్ న్యూ పోలీసులు జాయింట్ ఆపరేషన్ నిర్వహించి భారీగా డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఇంటర్నేషనల్ డ్రగ్ ఫెడ్లర్‌తో పాటు అంతర్రాష్ట్ర డ్రగ్ ఫెడ్లర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హుమయూన్‌నగర్, హెచ్ న్యూ పోలీసుల జాయింట్ ఆపరేషన్‌లో భారీగా డ్రగ్స్ పట్టుబడింది. విదేశీ డ్రగ్ పెడ్లర్ నుంచి 50 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. అలాగే కంచన్‌బాగ్ పోలీసులకు మరో అంతర్రాష్ట్ర డ్రగ్ ఫెడ్లర్ చిక్కాడు. అతని వద్ద నుంచి 80 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్‌ను స్వాధీనం చేసుకున్నారు. దాదాపు 25 లక్షల విలువ చేసే డ్రగ్స్‌ను హైదరాబాద్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

## కాంగ్రెస్ తీసుకుని వచ్చిన మార్పు ఇదే
### గణనీయంగా తగ్గిన కంపెనీల రిజిస్ట్రేషన్లు
### ఎక్స్ వేదికగా హరీష్ రావు విసుర్లు

హైదరాబాద్, (ప్రజా మంటలు):



కాంగ్రెస్ పాలనలో కొత్త కంపెనీల రిజిస్ట్రేషన్లు గణనీయంగా తగ్గిపోయాయంటూ మాజీ మంత్రి హరీష్ రావు ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు క్రమంగా తగ్గుతున్నాయని, తెలంగాణ ఆర్థిక అభివృద్ధి ప్రశ్నార్థకంగా మారిందంటూ వ్యాఖ్యలు చేశారు. కేంద్ర కార్పొరేట్ వ్యవహార మంత్రిత్వ శాఖ నివేదికను కోట్ చేస్తూ మాజీ మంత్రి హరీష్ రావు ఎక్స్‌లో పోస్టు చేశారు. కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తాజా నివేదిక ప్రకారం 2023-24 తో పోలిస్తే 2024-25 జూలై నుంచి సెప్టెంబర్ మధ్య కాలంలో కొత్త కంపెనీల రిజిస్ట్రేషన్లు తెలంగాణలో గణనీయంగా తగ్గినట్టు వెల్లడించిందని తెలిపారు. ఈ తగ్గుదల రాష్ట్ర మూలధన పెట్టుబడులపై ప్రభావం చూపిస్తూ, ఉద్యోగ అవకాశాలు తగ్గడం, తద్వారా ప్రత్యక్ష, పరోక్ష పన్నుల వసూళ్లు క్షీణించిందని తెలిపిందన్నారు. ఇది తెలంగాణ ఆర్థిక అభివృద్ధికి గొడ్డలి పెట్టు అంటూ ఆయన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం స్టార్టప్ తెలంగాణ వంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్నట్టు చెప్పు కుంటుందని... కానీ వాస్తవాలకు భిన్నంగా పరిస్థితులు ఉన్నాయన్నారు. కొత్త కంపెనీల సంఖ్య పడిపోవడం, లక్ష్యాన్ని చేరుకోకపోవడం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత వల్ల తెలంగాణలో ఉద్యోగ ఉపాధి అవకాశాలను కోల్పోవడమే కాక ఆర్థిక అభివృద్ధి ప్రశ్నార్థకంగా మారిందని చెప్పుకొచ్చారు. ఇదీ... తెలంగాణలో కాంగ్రెస్ తెచ్చిన అసలైన మార్పు అంటూ హరీష్ రావు పోస్టు చేశారు.

## విద్యుత్ భారం పడకుండా కాపాడారు
### ఈఆర్సీకి కెటిఆర్ కృతజ్ఞతలు

హైదరాబాద్, (ప్రజా మంటలు):



విద్యుత్ ఛార్జీల పెంపు ప్రతిపాదనను విద్యుత్ నియంత్రణ మండలి ఈఆర్సీ తిరస్కరించినందుకు రాష్ట్రవ్యాప్తంగా సంబురాలు జరపాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాష్ట్ర ప్రజలపై రూ.18500 కోట్ల భారం పడకుండా ఆపినందుకు విజయ సూచికగా ఈ సంబురాలు నిర్వహించాలని కోరారు. రాష్ట్రంలోని జిల్లా కేంద్రాలు, నియోజకవర్గాల్లో సంబరాలు జరపాలని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పది నెలల కాలంలోనే 18500 కోట్ల విద్యుత్ ఛార్జీల పెంపునకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు చేసిందని కేటీఆర్ అన్నారు. ప్రజలపై విద్యుత్ భారం మోపడాన్ని ప్రధాన ప్రతిపక్షంగా వ్యతిరేకించామని తెలిపారు. పబ్లిక్ హియరింగ్‌లో పాల్గొని దీనిపై ఈఆర్సీపి ఒప్పించలిగామని చెప్పారు. ప్రధాన ప్రతిపక్షంగా తమ వాదనలోని సహేతుకత, న్యాయాన్నిను ఈఆర్సీ గుర్తించి విద్యుత్ చార్జీల పెంపు ప్రతిపాదనను తిరస్కరించిందని అన్నారు. విద్యుత్ పెంపు ప్రతిపాదనలను తిరస్కరించి నందుకు ఈఆర్సీ చైర్మన్ శ్రీ రంగారావు, సభ్యులు మనోహర్ రాజు, కృష్ణయ్యకు తెలంగాణ ప్రజల తరపున బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు కేటీఆర్ ట్వీట్ చేశారు. విద్యుత్ చార్జీల పేరిట రూ. 18,500 కోట్ల అదనపు భారం ప్రజలపై మోపడాన్ని హైదరాబాద్, నిజామాబాద్, సిరిసిల్లలో నిర్వహించిన మూడు బహిరంగ విచారణలలో తాము తీవ్రంగా వ్యతిరేకించామని కేటీఆర్ తెలిపారు. ఇది తెలంగాణ ప్రజల విజయం అని కేటీఆర్ పేర్కొన్నారు.

DIGITALLY PRINTED AND PUBLISHED BY CH.V. PRABHAKAR RAO AT 6-3-144, bRAHMAN WADA, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com